# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | ఆదివారం | 17-11-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 286 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## రామోజీరావు జీవితం భవిష్యత్ తరాలకు ఆదర్శం: వెంకయ్యనాయుడు

హైదరాబాద్,నవంబర్16,(నిజం చెపుతాం): విలువలతో కూడిన జర్నలిజానికి నిదర్శనంగా నిలిచిన బహుముఖ ప్రజ్ఞాశాలి రామోజీరావు అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు కొనియాడారు. రామోజీరావు జయంతి సందర్భంగా నివాళులర్పించారు"అడుగు పెట్టిన ప్రతి రంగంలోనూ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు.

## దేశంలోనే తొలి 'మహిళా' బస్ డిపో ప్రారంభం

దిల్లీ,నవంబర్16,(నిజం చెపుతాం): దేశంలోనే తొలి 'మహిళా' బస్ డిపో ను రాష్ట్ర రవాణా మంత్రి కైలాశ్ గహ్లోత్ దిల్లీలో ప్రారంభించారు.దిల్లీలోని సరోజిని నగర్ లో పూర్తిస్థాయి మహిళా సిబ్బందితో కూడిన ఈ డిపోకు సఖి డిపో అని పేరు పెట్టినట్లుగా పేర్కొన్నారు. ఇందులో డిపో మేనేజర్, డ్రైవర్లు, కండక్టర్లు ఇలా

## ఇక ఉగ్రవాదులు మనల్ని భయపెట్టలేరు: ప్రధాని మోదీ

- గత ప్రభుత్వాలు ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే పాలసీలు తీసుకొచ్చాయి
- తాము అధికారంలోకి వచ్చాకే ప్రభుత్వంపై ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించాం
- ప్రజల కోసం ఎక్కువగా పొదుపు చేయాలనేదే మా విధానం




న్యూఢిల్లీ,నవంబర్16,(నిజం చెపుతాం) గత ప్రభుత్వాలు ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే పాలసీలు తీసుకొచ్చాయని ప్రధాని మోదీ విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాకే ప్రభుత్వంపై ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించామని పేర్కొన్నారు.శనివారం జరిగిన హిందుస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సదస్సులో ప్రధాని కీలక ప్రసంగం చేశారు. ఈసందర్భంగా ఉగ్రవాదం, తదితర అంశాలను ప్రస్తావించారు.సదస్సు ప్రాంగణంలో ప్రదర్శించిన 26/11 ముంబయి పేలుళ్ల కథనాలను మోదీ వీక్షించారు. అనంతరం మాట్లాడుతూ.. "ఆ సమయంలో భారత ప్రజలు సురక్షితంగా లేరని చెప్పేందుకు కొందరు ఉగ్రవాదాన్ని ఉపయోగించేవారు. కానీ కాలం మారింది. ఇప్పుడు ఉగ్రవాదులు వారి సొంతగడ్డపైనే అభద్రతాభావంతో ఉంటున్నారు. భయంభయంగా బతుకుతున్నారు. ఇక, వారు మనల్ని భయపెట్టలేరు" అని మోదీ అన్నారు.

## అమిత్ షా, రాహుల్ గాంధీలపై ఫిర్యాదులు...

జర్కండ్,నవంబర్16,(నిజం చెపుతాం) బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు కేంద్ర ఎన్నికల సంఘం వేర్వేరుగా లేఖలు రాసింది. కేంద్రమంత్రి అమిత్ షా, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీలపై ఫిర్యాదుల నేపథ్యంలో ఈ నెల 18వ తేదీ మధ్యాహ్నం 1 గంటలోపు అధికారిక వివరణ ఇవ్వాలని పార్టీల అధ్యక్షులకు రాసిన లేఖలో ఆదేశించింది.రాహుల్ గాంధీ తన ప్రసంగంలో ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించారని ఈసీకి బీజేపీ ఫిర్యాదు చేసింది. మరోవైపు, అమిత్ షా కూడా కోడ్‌ను ఉల్లంఘించారని కాంగ్రెస్ ఈసీ వద్దకు వెళ్లింది. ఈ నేపథ్యంలో నేతలపై వచ్చిన ఫిర్యాదులపై వివరణ ఇవ్వాలని ఈసీ ఈ లేఖ రాసింది. అంతేకాదు, ఈ ఫిర్యాదులను ఇరుపక్షాలకు అందించింది.అధ్యక్షులకు రాసిన లేఖలో, ఇటీవల లోక్ సభ ఎన్నికల సందర్భంగా స్టార్ క్యాంపెయినర్లకు చేసిన సూచనలను ప్రస్తావించింది. జాతీయ పార్టీల స్టార్ క్యాంపెయినర్లు ఆదర్శంగా ఉండాలని, సమాజంలోని సున్నితమైన కూర్పును చెడగొట్టవద్దని లోక్ సభ ఎన్నికల సమయంలో ఈసీ సూచించింది. ప్రచారంలో సంయమనం ఉండాలని పేర్కొంది.

## నవంబర్ 19న వరంగల్‌కు.. సీఎం రేవంత్ రెడ్డి...

- ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభ
- కాళోజీ కళాక్షేత్రం ప్రారంభించడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం
- ఇందిరా మహిళా శక్తి భవనాలకు సీఎం శంకుస్థాపన

వరంగల్,నవంబర్16,(నిజం చెపుతాం) కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఈ నెల 19న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్‌లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కాళోజీ కళాక్షేత్రం ప్రారంభించడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు.ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొంటారు.వరంగల్ వేదికగా ఇందిరా మహిళా శక్తి భవనాలకు సీఎం శంకుస్థాపనరాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తి కావస్తున్న నేపథ్యంలో ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా అనేక జిల్లాలలో పర్యటించనున్న సీఎం రేవంత్ రెడ్డి నవంబర్ 19న వరంగల్ లో మహిళా స్వయం సహాయక బృందాలు, జిల్లా సమైఖ్య సభ్యులు, గ్రామ సమైఖ్య సభ్యులకు వివిధ శాఖల వారీగా ఆస్తులను పంపిణీ చేయనున్నారు. 19న వరంగల్ వేదికగా 22 జిల్లాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాలకు సీఎం శంకుస్థాపన చేస్తారు.సీఎం పర్యటనకు ఏర్పాట్లుకాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ కోసం భూములు ఇచ్చిన రైతులకు ఇందిరమ్మ ఇళ్ళ పథకంలో ఇళ్ళ కోసం 5 లక్షల రూపాయలను అందిస్తారు. సీఎం పర్యటన నేపథ్యంలో వరంగల్, హన్మకొండ జిల్లా కలెక్టర్లు రూట్ మ్యాప్, వేదిక ఏర్పాట్లు, పార్కింగ్ తదితర లాజిస్టిక్ అంశాలపై ఎప్పటికప్పుడు అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ పర్యవేక్షిస్తున్నారు. ఏడాదిలో చేపట్టిన



అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చెప్పాలన్న వేం నరేందర్ రెడ్డికాగా సీఎం వరంగల్ పర్యటన నేపథ్యంలో రాష్ట్ర దేవాదాయ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులకు దిశానిర్ధేశం చేశారు.

## ఎన్డీయే అభ్యర్థుల తరఫున పవన్ ప్రచారం

### షోలాపూర్ లో పవన్ కు బ్రహ్మారథం

**షోలాపూర్,నవంబర్16,(నిజం చెపుతాం) ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మహారాష్ట్రలో ఇవాళ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తెలిసిందే. ఎన్డీయే అసెంబ్లీ అభ్యర్థుల తరఫున సభలు, రోడ్ షోలకు పవన్ హాజరవుతున్నారు. డెగ్లూర్, నాందేడ్ వంటి ప్రాంతాల్లో పవన్ సభలకు విశేష స్పందన లభించింది. ముఖ్యంగా, షోలాపూర్ నగరంలో పవన్ రోడ్ షోకు మహారాష్ట్ర ప్రజలు బ్రహ్మారథం పట్టారు. షోలాపూర్ లో అడుగుపెట్టిన జనసేనానికి అపూర్వ స్వాగతం లభించడం చూస్తే... అది మహారాష్ట్రనా, లేక ఏపీనా అనిపించింది.**



## మహా వికాస్ అఘాడీ కూటమి విజయాన్ని ఎవరూ ఆపలేరు

- ఈ ఎన్నికల ఫలితాల భారతదేశం రాజకీయాలను మలుపు తిప్పనున్నాయి
- ఈ ఎన్నికల్లో 200 పై చిలుకు స్థానాలలో గెలుపు సాధించనుంది
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



మహారాష్ట్ర,నవంబర్16,(నిజం చెపుతాం) మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహా వికాస్ అఘాడి దే అంతిమ విజయం అని రాష్ట్ర నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖామంత్రి మరియు ఏ.ఐ.సి.సి ఎన్నికల పరిశీలకులు కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.ఈ ఎన్నికల ఫలితాల భారతదేశం రాజకీయాలను మలుపు తిప్పనున్నాయని ఆయన పేర్కొన్నారు.మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో మరట్వాడ ప్రాంతానికి ఏ.ఐ.సి.సి సీనియర్ పరిశీలకుడిగా నియమితులైన రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య తో కలసి ముఖ్ హెడ్ నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల సభలో మాట్లాడారు.ఈ ఎన్నికల్లో మహావికాస్ అగాఢీ కూటమి 200 పై చిలుకు స్థానాలలో గెలుపు సాధించనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఇటీవల జరిగిన లోకసభ ఎన్నికల్లో మహారాష్ట్ర లోని 48 స్థానాలకు గాను 31 స్థానాల్లో ఎంవీఏ కూటమి సాధించిన విజయమే ఇందుకు తార్కాణమని ఆయన గుర్తు చేశారు.కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్,తెలంగాణా రాష్ట్రాలలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలన్నింటిని అమలు పరుస్తున్నామన్నారు.




## తెలంగాణలో గ్రూప్-3 పరీక్షలు.. అభ్యర్థులకు కీలక సూచనలు

హైదరాబాద్,నవంబర్16,(నిజం చెపుతాం): తెలంగాణలో గ్రూప్-3 పరీక్షలకు టీజీపీఎస్సీ సర్వం సిద్ధం చేసింది. ఈ నెల 17, 18 తేదీల్లో పరీక్షలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అభ్యర్థులకు హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ పలు కీలక సూచనలు చేశారు.హైదరాబాద్ జిల్లా వ్యాప్తంగా 102 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలన్నారు. ఒరిజినల్ ఐడీతో పరీక్షకు హాజరుకావాలని సూచించారు. ఉదయం 9.30కి ప్రారంభమయ్యే పేపర్-1కు అభ్యర్థులు 8.30 గంటల కల్లా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. మధ్యాహ్నం పరీక్షలకు 1.30 గంటలలోగా పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు చేరుకోవాల్సి ఉంటుందన్నారు.ఉదయం జరిగే పరీక్షలకు 9.30 తర్వాత, మధ్యాహ్నం జరిగే పరీక్షకు 2.30 అనంతరం పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించబోమని ఇప్పటికే టీజీపీఎస్సీ స్పష్టం చేసింది. అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న హాల్‌టికెట్ కాపీని భద్రంగా పెట్టుకోవాలని తెలిపింది. తొలిరోజు పేపర్-1 పరీక్షకు తీసుకొచ్చిన హాల్‌టికెట్‌ను మిగతా పరీక్షలకు ఉపయోగించాలని పేర్కొంది. నియామక ప్రక్రియ ముగిసేవరకు ప్రశ్నపత్రాలు, హాల్‌టికెట్లను భద్రంగా పెట్టుకోవాలని కమిషన్ సూచించింది.

## రాహుల్ గాంధీ బ్యాగ్‌లు తనిఖీ చేసిన ఈసీ



ముంబయి,నవంబర్16,(నిజం చెపుతాం): మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ.. ప్రచారంలో పాల్గొనే నేతల బ్యాగులు, హెలికాప్టర్లలో తనిఖీల పరంపర కొనసాగుతోంది. తాజాగా అమరావతిలో ప్రచారానికి వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బ్యాగులను ఎన్నికల అధికారులు తనిఖీ చేశారు. శనివారం మధ్యాహ్నం అమరావతిలో ఆయన హెలికాప్టర్ ల్యాండ్ అవ్వగానే అధికారులు చెక్ చేశారు

## కిషన్ రెడ్డిపై పొన్నం ప్రభాకర్ సంచలన ఆరోపణలు

- కేసీఆర్ సూచనతోనే కిషన్ రెడ్డి అధ్యక్షుడు అయ్యాడని తీవ్రవ్యాఖ్య
- కలెక్టర్ మీద దాడిని సమర్థించడమేమిటని ఆగ్రహం
- మూసీ వద్ద రేపు నిద్రలేచాక నిజాలు చెప్పాలన్న మంత్రి



హైదరాబాద్,నవంబర్16,(నిజం చెపుతాం) బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సూచనతోనే కిషన్ రెడ్డి తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవిని దక్కించుకున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ సంచలన ఆరోపణలు చేశారు. కేసీఆర్ సూచనతోనే మూసీ నిద్రకు సిద్ధమయ్యారని విమర్శించారు. కిషన్ రెడ్డి డీఎన్ఏ పరీక్ష చేయించుకోవాలని ఎద్దేవా చేశారు. ఆయన అసలు తెలంగాణ బిడ్డేనా? తెలంగాణ బిల్లు ఎలా పాస్ అయిందో మీకు తెలియదా? కలెక్టర్‌ను కొట్టిన వారిని సమర్థిస్తున్న మీరు కేంద్రమంత్రి పదవికి అర్హులేనా? అని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.మూసీ కాల్వ వాసన చూసిన తర్వాత అయినా వారు దైవసాక్షిగా నిజాలు చెబుతారని భావిస్తున్నానన్నారు.

## చంద్రబాబు సోదరుడి మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం రేవంత్ రెడ్డి

- తీవ్ర అనారోగ్యంతో ఏఐజీ ఆసుపత్రిలో చేరిన రామ్మూర్తినాయుడు
- గుండెపోటుకు గురైన వైనం
- ప్రగాఢ సానుభూతి తెలిపిన రేవంత్ రెడ్డి



హైదరాబాద్,నవంబర్16,(నిజం చెపుతాం) రామ్మూర్తినాయుడి మృతిపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఏపీ సీఎం చంద్రబాబు సోదరుడు, మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తినాయుడి మృతి దిగ్భ్రాంతికరం అని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. రామ్మూర్తినాయుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్టు రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు.

# బట్టుగూడెం మహాపడిపూజలో భాగంగా 4200 మంది స్వాములకు అల్పాహార దాతగా బుసిరెడ్డి పాండురంగారెడ్డి సేవలు ప్రతిష్టాత్మకం



మిర్యాలగూడ నవంబర్ 16 (నిజం న్యూస్)

నల్గొండ జిల్లా, నాగార్జున సాగర్ నియోజకవర్గం, పెద్దవూర మండలంలోని బట్టుగూడెం లో శుక్రవారం సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు శ్రీ హరిహర సుత అయ్యప్ప స్వామి మహాపడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ శ్రీ శ్రీ రామారావు తాంత్రిక గురుస్వామి, మండల గోవింద్ గురుస్వామి, పాగంటి మల్లయ్య గురుస్వామి మరియు పేరూరు గోవింద్ గురుస్వాముల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మహా పవిత్ర కార్యక్రమంలో సుమారు 4200 మంది అయ్యప్పస్వాములు, ఆంజనేయ మాలధారులు, భక్తులు పాల్గొన్నారు. భక్తుల సమ్మాన్ కార్యక్రమంలో భాగంగా అల్పాహారం ఏర్పాటు చేసి, భక్తుల సేవలో నిలిచిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి సేవలను పూజా నిర్వాహకులు ప్రశంసించారు. అల్పాహార కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో బుసిరెడ్డి పాండురంగారెడ్డి ముఖ్యపాత్ర పోషించారని, ఆయన దాతృత్వం మరియు సేవామూర్తి గుణం అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని నిర్వాహకుడు కూన్ రెడ్డి గోవింద రెడ్డి పేర్కొన్నారు. అయ్యప్పస్వాములు, ఆంజనేయస్వాములు, భక్తుల సందడి మధ్య మహాపడిపూజ విశేషంగా సాగి, ఆధ్యాత్మిక వైభవానికి నిలయంగా నిలిచింది.

# జాతీయ పాత్రికేయ దినోత్సవం సందర్భంగా పాత్రికేయులను సన్మానించిన డాక్టర్ జాడి రాజు



మిర్యాలగూడ నవంబర్ 16 (నిజం న్యూస్)

మిర్యాలగూడ: జాతీయ పాత్రికేయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సామాజిక కార్యకర్త, మానవతావాది డాక్టర్ జాడి రాజు ఆధ్వర్యంలో శనివారం నందిపాడు రోడ్లో గల వారి క్లినిక్‌లో విశిష్ట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు ప్రజాలహరి ఎడిటర్ చిట్యాల శ్రీనివాస్, అన్వేష్ పత్రిక ఎడిటర్ అన్న పోయిన మట్టయ్య, పయిలం పత్రిక ఎడిటర్ పేర్ల వెంకటయ్య, సీనియర్ పాత్రికేయులు నూకల వెంకటరెడ్డి, మన నేటి తెలంగాణ డివిజన్ ఇంచార్జ్ అలుగుబెల్లి వెంకట్‌లను శాలువాలతో సత్కరించి, విలేకరులకు వజ్రాయుధం అయినటువంటి పెన్నులు, నోటు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జాడి రాజు మాట్లాడుతూ, పాత్రికేయులు ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకంగా వ్యవహరించాల్సిన ఫోర్త్ ఎస్టేట్‌గా పనిచేస్తూ, సామాజిక బాధ్యతగా విద్య, వైద్య, ఆరోగ్య, సామాజిక మరియు రాజకీయ రంగాలలో విశేష సేవలందించాలని పిలుపునిచ్చారు. ప్రజల మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వానికి మరియు ప్రజలకు మధ్య వారధిగా పాత్రికేయులు అవతరిస్తూ, మెరుగైన సమాజం నిర్మాణంలో తాము ప్రత్యేక పాత్ర పోషించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రముఖులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

# శ్రీ కంఠమహేశ్వర దేవస్థాన ఉత్సవాలకు హాజరైన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



సంస్థాన్ నారాయణపురం ,నవంబర్ 16,(నిజంచెపుతాం) :సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో జరుగుతున్న శ్రీ కంఠమహేశ్వర దేవస్థానం కళ్యాణం, బోనాల ఉత్సవాలు సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా కంఠమహేశ్వర దేవస్థానం అధ్యక్షులు రాపర్తి కరుణాకర్ గౌడ్,ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి,కి నారాయణపురం మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి,కి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి,పబ్బు రాజు,కి శాలుతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ,గౌడ కుల సంఘం నాయకులు,సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు, తదితరులు,పాల్గొన్నారు.

# నిలిచిపోయిన పనులు పూర్తి చేయాలి: అధికారులతో సమీక్ష నిర్వహించిన బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ నవంబర్ 16 (నిజం న్యూస్)

మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఈరోజు మున్సిపాలిటీ, ప్రజారోగ్య విభాగం, జాతీయ రహదారుల అధికారులతో క్యాంప్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మిర్యాలగూడ పట్టణంలో గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా విఫలమైన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థను పునరుద్ధరించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే, రోడ్ల విస్తరణ, ప్రధాన రహదారుల మరమ్మత్తు పనులు, లైటింగ్ ఏర్పాట్లపై చర్చించి, వీటి అమలుకు వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం బత్తుల లక్ష్మారెడ్డి పట్టణంలోని పలు ప్రాంతాలను అధికారులతో కలిసి సందర్శించారు. సంబంధిత శాఖల అధికారులు, కాంగ్రెస్ నేతలు, బిఎల్ఆర్ బ్రదర్స్ సభ్యులు పాల్గొన్నారు. మిర్యాలగూడ అభివృద్ధికి కృషి చేస్తున్న బత్తుల లక్ష్మారెడ్డి నాయకత్వాన్ని ప్రశంసిస్తున్న ప్రజలు.

# రఘునాథపురంలో వ్యక్తి దారుణ హత్య

రాజపేట,నవంబర్16(నిజంచెపుతాం)

రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన శనివారం జరిగింది. పోలీసుల నుంచి సేకరించిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన రైతు మజ్జిగ యాదగిరి (55-60) శనివారం ఉదయం వ్యవసాయ బావి వద్దకు వెళ్లి పని ముగించుకుని సైకిల్ పై ఇంటికి తిరిగి వస్తుండగా పెద్దమ్మ గుడి సమీపంలో ఉదయం 8:30 ప్రాంతంలో గ్రామానికి చెందిన సైకో వడ్లకొండ నాగరాజు కర్రతో తలపై విచక్షణ రహితంగా కొట్టడంతో అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పారిపోతున్న నిందితుని గ్రామస్తుల సహకారంతో వెంబడించి పట్టుకున్నారు.నిందితుని పోలీస్ స్టేషన్ తరలించారు.నిందితుడు నాగరాజు గతంలో నేరాలకు పాల్పడి జైలుకు వెళ్లి ఇటీవల తిరిగి వచ్చాడు.నిందితుడిని తమకు అప్పగించాలని,హత్యకు గురైన వ్యక్తి కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించకుండా బంధువులు,గ్రామ ప్రజలు ఆందోళన చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యాదాద్రి ఏసిపి రమేష్ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట సీఐ రమేష్ కుమార్, ఆలేరు,తుర్కపల్లి ఎస్సైలు స్పెషల్ పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# అంజన్న గట్టు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్.



తుర్కపల్లి, నవంబర్ 16(నిజం చెపుతాం) :

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వీరరెడ్డిపల్లి గ్రామ సమీపంలో అంజన్న గట్టు ఆలయంలో కార్తీక మాస ఉత్సవాలల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వారి కుటుంబ సభ్యులతో కలసి రామలింగేశ్వర స్వామి వారిని, సాయి బాబను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాస ఉత్సవాలలో భాగంగా శివపార్వతుల కళ్యాణంలో పాల్గోన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు శాలువా,భారీ గజమాలతో సన్మానించారు. అనంతరం అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆలేరు మార్కెట్ కమిటీ చెర్మన్ అయినాలా చైతన్య మహేందర్ రెడ్డి, డైరెక్టర్ పట్టు నాయక్,మాజి మార్కెట్ కమిటీ చెర్మన్ శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి,తజా మాజి ఎంపీటీసీ లు కానుగంటి శ్రీనివాస్ యాదవ్, మోహన్ బాబు నాయక్,శివరములు, రఘు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో విద్యార్థులకు స్టడీ చైర్స్ పంపిణీ - బిఎల్ఆర్ బ్రదర్స్ ఫౌండేషన్ సేవా కార్యక్రమం



మిర్యాలగూడ, నవంబర్ 16:(నిజం న్యూస్)

మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) మాతృమూర్తి స్వర్గీయ బత్తుల వెంకట్రావమ్మ గారి ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని, వారి జ్ఞాపకార్థం బిఎల్ఆర్ బ్రదర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రంథాలయంలో విద్యార్థులకు స్టడీ చైర్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి యువ నాయకులు బత్తుల సాయి ప్రసన్న కుమార్ రెడ్డి ముఖ్య ఆతిథులుగా హాజరై, విద్యార్థుల కోసం ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగించిన బత్తుల సాయి ప్రసన్న కుమార్ రెడ్డి, "స్వర్గీయ వెంకట్రావమ్మ గారి ఆశయాల ప్రకారమే విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధికి ఈ కార్యక్రమం నిర్వహించామని" తెలిపారు. విద్యార్థులకు అందించిన సహాయం వారి విద్యా ప్రగతిలో దోహదం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఆర్ బ్రదర్స్ సభ్యులు, విద్యార్థులు, స్థానిక నాయకులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్ష ఫీజు గడువు ఈనెల 18 నుంచి 30 వరకు పొడిగించాలి-లింగం గౌడ్



మిర్యాలగూడ నవంబర్ 16 (నిజం న్యూస్)

డైరెక్టరేట్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్ లో డైరెక్టర్ కృష్ణారావు గారికి వినతి పత్రం సమర్పించిన బీసీ నేత లింగంగౌడ్

పదవ తరగతి పరీక్ష ఫీజు చెల్లింపు గడువు ఇంకా రెండు రోజులే ఉన్నందున (ఈనెల 18 చివరి తేదీ) ఫీజు గడువును 30 వరకు పొడిగించాలని విద్యాశాఖ డైరెక్టర్ కు విజ్ఞప్తి చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా మంది విద్యార్థులు ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు వారికి సంబంధించిన స్కూల్ ఎడ్యుకేషన్ వివరాలు ఇంకా యుడైస్ పోర్టల్ లో నమోదు చేసుకోలేదని గతంలో కేవలం పదవ తరగతి విద్యార్థుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేస్తే ఫీజు చెల్లించే అవకాశం ఉండేదని కానీ ఈ సంవత్సరం ఖచ్చితంగా 6 నుంచి 10వ తరగతి చదువుతున్న ప్రతి విద్యార్థి వివరాలు ఆన్లైన్లో నమోదు తప్పనిసరి చేయడం వల్ల విద్యార్థులు వారి వివరాలు ఇంకా పూర్తిస్థాయిలో నమోదు చేయకపోవడంతో పాటు ఆన్లైన్లో విద్యార్థులు నమోదులో సాంకేతిక ఇబ్బందులు ఉన్నాయని వాటిని దృష్టిలో పెట్టుకొని ఈ నెల 18 నుంచి 30 వరకు పొడిగించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఏంబీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బడేసాబ్ పాల్గొన్నారు.

# బీసీ కుల సంఘాల జేఏసీ మిర్యాలగూడ కన్వీనర్ గా గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ నియామకం...



మిర్యాలగూడ నవంబర్ 16 (నిజం న్యూస్)

మిర్యాలగూడ బీసీ జేఏసీ కన్వీనర్ గా పట్టణానికి చెందిన గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ నియమిస్తున్నట్లు జేఏసీ రాష్ట్ర చైర్మన్ గణేశా చారి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ బీసీ కులాలందరినీ ఐక్యం చేసి రాజ్యాధికార దిశగా అడుగులు వేస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీలను ఓట్లు వేసే యంత్రాలుగానే వాడుకుంటున్నాయి గాని వారికి పదవులు ఇచ్చే దగ్గర మాత్రం ఆచితూచి వ్యవహరిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు భవిష్యత్తులో 50% పైగా ఉన్న బీసీలదే రాజ్యమని అన్నారు. నన్ను నియమించిన గణేశ చారి గారికి ప్రత్యేక ధన్యవాదాలు

# (ఐజేయు) ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ పత్రికా దినోత్సవ వేడుకలు

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రాంత జర్నలిస్టులకు జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన(ఐజేయు)**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబర్ 16(నిజం చెపుతాం)

టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో శనివారం భువనగిరి పట్టణ కేంద్రంలోని జాతీయ పత్రికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య పత్రిక వారధిగా పనిచేస్తూ..ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాయని యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతంశెట్టి కరుణాకర్ అన్నారు. జర్నలిస్టులకు వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడు గడసందుల నాగరాజు, సీనియర్ నాయకుడు కందుల శ్రీనివాస్,ప్రింట్ మీడియా పట్టణ అధ్యక్షుడు మరికొండ మల్లేష్,ఎలక్ట్రానిక్ మీడియా పట్టణ ప్రధాన కార్యదర్శి పాములపర్తి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ వద్ద ఓ వ్యక్తిపై కుక్క దాడి



మున్సిపల్ అధికారుల నివారణ చర్యలు శూన్యం

హుజూర్ నగర్ నవంబర్ 17 నిజం చెపుతాం

హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో శనివారం ఉదయం 9 గంటల సమయంలో మార్కెట్ యార్డు వద్ద సీతారాంనగర్ కు చెందిన రిటైర్డ్ ఫైర్ కానిస్టేబుల్ గుండ్ల శాంతయ్యపై కుక్క దాడి చేసి గాయపరిచింది. మార్కెట్ యార్డ్ వైపు నుండి మిర్యాలగూడ రోడ్డుకు వస్తుండగా శాంతయ్యపై కుక్క ఒక్కసారిగా దాడిచేసి కరిచి గాయపర్చింది హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో కుక్కల బెడద రోజు రోజుకూ ఎక్కువవుతోంది. వీధులలో గుంపులు గుంపులుగా తిరుగుతూ కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. మున్సిపాలిటి ప్రజలు కుక్కను చూస్తే చాలు వణికి పోతున్నారు. కుక్కల బారిన పడకుండా సంబంధిత అధికారులు ఎటువంటి నివారణ చర్యలు చేపట్టడం లేదని ప్రజలు మండిపడుతున్నారు.

# ప్రభుత్వ బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్,భూసాని వెంకటేశ్వర్ రావుకు వినతి పత్రం అందజేత

- సమగ్ర కులగణన సర్వేను ప్రభుత్వం పగడ్బందీగా చేపట్టాలి
- బీసీలకు రావలసిన వాటా ప్రభుత్వం రాబోయే స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల అందించాలి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబర్ 16(నిజం చెపుతాం)

ఉమ్మడి నల్లగొండ జిల్లా కేంద్రానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్,భూసాని వెంకటేశ్వర్ రావు గారిని కలిసి బీసీల సమస్యలపై, ఇప్పుడు చేపడుతున్న సమగ్ర కులగణన సర్వేను ప్రభుత్వం పగడ్బందీగా చేపట్టాలని, ఈ సమగ్ర కులగణన సర్వే ద్వారా, బీసీలకు అన్ని రంగాలలో రావలసిన వాటా దక్కుతుందని,రాబోయే స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లకు స్థానిక ఎన్నికలు నిర్వహించాలని వారిని కోరుతూ...యాదాద్రి భువనగిరి జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సలహాలు సూచనలను వివరించిన పత్రాన్ని అందజేసిన బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి, బీసీ సంక్షేమ సంఘం యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు అశోక చారి, సంఘం సభ్యులు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దాన్యం ఎక్కడ విక్రయించినా రైతులకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలి

**పోకల వెంకటేశ్వర్లు సిపిఐ మండల కార్యదర్శి**



గరిడేపల్లి నవంబర్ 16 నిజం చెబుతాం:

ధాన్యం ఎక్కడ విక్రయించిన రైతులకు 500 రూపాయల కోనసీవ్వాలని అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన విదంగా రైతులు దాన్యం ఎక్కడ అమ్ముకున్నా క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇచ్చి తాను ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆయన ఈ రోజు గరిడేపల్లి మండల కేంద్రం లో మాట్లాడుతూ,ఎన్నికల సమయంలో రైతు కుటుంబాల ఓట్ల కోసం ఏదైతే హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చారో, అధికారం లోకి వచ్చిన తర్వాత రైతులకు న్యాయం చేయవలసినది పోయి ఏవో కుంటి సాకులు చెప్పి తప్పించుకొని రైతులను మోసం చేయడం తగదని ఆయన అన్నారు.గత సంవత్సరం క్వింటా 2800 రూపాయలు అమ్మిన దాన్యం నేడు కనీసం మద్దత్తు ధర కూడా రావటం లేదని, వడ్లు అమ్ముకోవటానికి పోయిన రైతులను మిల్లర్లు బిచ్చగాళ్ళ కంటే హీనంగా చూస్తూ, గేట్ వద్దనే అపి తమకు నచ్చిన ధరకు ఇస్తేనే లోపలకు అనుమతి ఇస్తున్నారని, అధికారులు వారికి టైమ్ వున్నపుడు వచ్చి మేము కూడా వున్నామని హడావుడి చేయటం తప్ప, రైతులకు కనీసం మద్దత్తు ధర కూడా ఇప్పించిన దఖాలాలు లేవని ఆయన అన్నారు.

. వడ్ల ధరలు గత వానాకాలం క్వింటా 2800 రూపాయలకు కొనుగోలు చేస్తే, ఈ వానాకాలం రోజు, రోజుకు తగ్గుతూ , 2200 నుండి 2300 రూపాయలు కనీస మద్దత్తు ధర లేకుండా మిల్లర్లు కొంటుంటే,వడ్ల నుండి వచ్చే బియ్యం రేట్లు మాత్రం ఏ మాత్రం తగ్గక పోగా రోజు, రోజు కు పెరుగుతున్నాయని, ఇదెలా జరుగుతుందని,ఇదంతా ప్రభుత్వ పెద్దలకు తెలియదా అని ఆయన ప్రశ్నించారు.

వ్యాపారస్తులు, మిల్లర్లు, మధ్య దళారీలు కలిసి రైతులను ఈ విదంగా దోపిడీ చేస్తుంటే, ప్రభుత్వం వారిపై ఏ మాత్రం చర్యలు తీసుకోవటం లేదని, చర్యలు తీసుకోక పోగా తాను ఇస్తానన్న 500 రూపాయల బోనస్ కూడా ఇవ్వకుండా రైతులను అన్యాయం చేయటం ప్రభుత్వానికి తగదని, సాకులు చెప్పకుండా రైతులు పండించిన దాన్యానికి క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇచ్చి ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# హుజూర్ నగర్ లో ఘనంగా అయ్యప్ప స్వామి నగర సంకీర్తన



హుజూర్ నగర్ నవంబర్ 17 నిజం చెపుతాం

హుజూర్ నగర్:సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలో అయ్యప్ప స్వామి నగర సంకీర్తన వేడుకలు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు.శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా రాత్రి సమయంలో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం నుండి స్థానిక శివాలయం వరకు పండ్ల హుస్సేన్ స్వామి ఆధ్వర్యంలో హుజూర్ నగర్ గురు స్వాములు సురేందర్ గురు స్వామి,వెంకట్ నారాయణ గురు స్వామి,భూతం గిరి గురు స్వామి నగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు.స్వామి వారినిఊరేగింపుగా మాలధారులు భక్తి, భజనలతో,నగర సంకీర్తన గావించారు.. స్వామివారికి మహిళలు నీళ్లు ఆరబోసి, మంగళహారతులు పట్టారు.పట్టణంలోని ప్రధాన వీధుల్లో సుమారు మూడు గంటల పాటు నగర సంకీర్తన కొనసాగింది.భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని అయ్యప్ప భజనలు చేశారు.కార్యక్రమంలో గురు స్వాములు,బత్తిని శీను గురుస్వామి,ఇంటిమల్ల రవి గురు స్వామి,మంజునాథ శీను గురుస్వామి,ఆవుల రామకృష్ణ గురుస్వామి,అయితగాని కృష్ణ గురుస్వామి,పిట్టల గురవయ్య గురుస్వామి,కర్నే శీను గురుస్వామి,సంపంగి నరసింహారావు స్వామి,ఆవుల హరికృష్ణ స్వామి,సుధాకర్ స్వామి,ఆకుల గిరి స్వామి బెల్లంకొండ అమర్ స్వామి,బెల్లంకొండ రమేష్ స్వామి,బత్తిని సత్యనారాయణ,పేరబోయిన అశోక్ స్వామి,పట్టణ అయ్యప్ప మాలధారణ స్వాములు పాల్గొన్నారు.

# స్కాలర్షిప్ ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఆర్.డి.ఓ కార్యాలయానికి తాళం వేసిన విద్యార్థులు

- వేలాది మంది విద్యార్థులతో గద్దరిల్లిన ఆర్ డి ఓ కార్యాలయం
- ఆర్డిఓ కార్యాలయం ముందు గేటు వద్ద పోలీసులకు విద్యార్థులకు తోపులాట రణరంగంగా మారింది



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబరు 16(నిజం చెపుతాం)

భువనగిరి పట్టణ కేంద్రంలోని స్థానిక ఆర్.డి.ఓ కార్యాలయాన్ని ఎస్సీ,ఎస్టీ,బీసీ,ఈబీసీ, మైనార్టీ విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సినటువంటి ఫీజు రీయింబర్స్ స్కాలర్షిప్ 7,500 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలి బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు మాజీ ఎంపీ.ఆర్.కృష్ణయ్య పిలుపు మేరకు బీసీ విద్యార్థి రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ గిరిజన విద్యార్థి సంఘం నాయకుడు నుణావత్ అరుణ్,ఎడ్ల మహాలింగం యాదవ్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి ఆర్ డి ఓ కార్యాలయాన్ని ముట్టడించి తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. వేలాది మంది విద్యార్థులు ర్యాలీగా వచ్చి గేట్లు దూసుకొని ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడించారు. పోలీసులకు విద్యార్థులకు తోపులాటతో ఆర్డీవో ఆఫీస్ రణరంగంగా మారింది.గిరిజన విద్యార్థి బీసీ విద్యార్థి సంఘం నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం ఆర్డిఓ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు 7,500 కోట్లను రూపాయలను వెంటనే విడుదల చేయాలి చదువుకునే ప్రతి విద్యార్థికి 20వేల స్కాలర్షిప్ ఇవ్వాలని కాలేజీ ఫీజులను ప్రభుత్వమే పూర్తిగా భరించాలి జీవో నెంబర్ 29ను రద్దు చేసి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 50 వేల ఉద్యోగాలను భర్తీ చేయాలి స్కైవర్లు, ఫ్లైఓవర్లు కట్టడానికి ఎమ్మెల్యే కార్యాలయాలు కట్టడానికి మంత్రులకు కార్లు కోనడని డబ్బులు ఉంటాయి గాని విద్యార్థులకు స్కాలర్షిప్లు డబ్బులు ఇవ్వడానికి ఉండవా మూసిల మురికి తీయడానికి ? లక్ష 50 వేల కోట్లు ఉంటాయి భవిష్యత్తు సంపద కలిగినటువంటి విద్యార్థులకు ఇవ్వడానికి డబ్బులు ఉండవా మిషన్ భగీరథ మిషన్ కాకతీయ లక్షల కోట్ల బడ్జెట్ పెడతారు.ఎందుకంటే అవిటి మీద కమిషన్లు వస్తాయి విద్యార్థుల మీద కమిషన్లు రావు 100 రోజులలో విద్యార్థుల సమస్యలు అన్ని పరిష్కరిస్తాం యువతలకు స్కూటీలు ఇస్తామని నిండా ముంచింది ఈ ప్రభుత్వం వైయస్సార్ ముఖ్యమంత్రి హయాం 2008లో ఆర్ కృష్ణన్న అమర నిరాహార దీక్ష చేసి పేద విద్యార్థులకు పూర్తి ఫీజులు ప్రభుత్వమే భరించే విధంగా రియంబర్స్మెంట్ పెట్టిస్తే ఈ ప్రభుత్వం తుంగలోకి తొక్కింది వెంటనే 2008 జీవో ప్రకారం ప్రభుత్వమే పూర్తి ఫీజులను భరించాలి ఇంటర్ చదివే విద్యార్థులకు రియంబర్స్మెంట్ 1800 నుంచి 15 వేలకు పెంచాలి దరఖాస్తు చేసిన ప్రతి విద్యార్థికి విదేశీ విద్య స్కాలర్షిప్ ఇవ్వాలి హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు 1100 నుండి 3,000 కు పెంచాలి, స్కాలర్షిప్లు 5000 నుంచి 20 వేలకు పెంచాలి గురుకులాల్లో మెరుగైన వసతులు కల్పించి సొంత భవనాలు ఏర్పాటు చేయాలి అదనంగా నియోజకవర్గానికి రెండు గురుకులను ఏర్పాటు చేయాలి, కాలేజ్ హాస్టల్స్ జిల్లా కేంద్రాలతో పాటు హైదరాబాద్ తో కలిపి మరో 400 హాస్టల్స్ మంజూరు చేయాలి ఐఐటి ఐఐఎం కోర్సులు చదివే వారికి ఫీజు రియంబర్స్మెంట్ పథకం అమలు చేయాలి పోటీ పరీక్షల కోసం జిల్లాకు మూడు కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలి విద్యాశాఖ మంత్రి ఏర్పాటు చేసి విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి లేని యెడల ప్రభుత్వాన్ని అటుడికించి ధర్నాలు రాస్తారోకోలు బందులు చేసి బస్సులు దానం చేస్తాం అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నుణావత్ అరుణ్ నాయక్,బీసీ యువజన సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్,ఎడ్ల మహలింగం, పసుల శివ, ఎండి.ఆమన్ ,శివమణి, భూక్య బాలాజీ నాయక్, రామ్ చరణ్, చందు,మనీషా,సాయి కుమార్,విజయేందర్, శ్రీకర్,నవీన్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.





# వారసత్వ భూమిపై హక్కు కల్పించాలని కోరుతూ మహిళల నిరసన

- తుంగతుర్తి తాసిల్దార్ అక్రమ పట్ట చేశారంటూ మహిళల ఆరోపణలు
- జిల్లా కలెక్టర్ అక్రమ రిజిస్ట్రేషన్ పై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని డిమాండ్



తుంగతుర్తి ప్రతినిధి నవంబర్ 16 నిజం చెపుతాం

తండ్రి వారసత్వ భూమిపై బిడ్డలకు హక్కు కల్పించి న్యాయం చేయాలని కోరుతూ మహిళలు నిరసన చేసిన సంఘటన శనివారం తుంగతుర్తి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో చోటుచేసుకుంది.సంగేమ్ గ్రామానికి చెందిన అన్నపర్తి ముత్తయ్య కు ఊరు చివరలో సర్వేనెంబర్ 29, 30 ఇ /రూ లలో సుమారు 1.22 ఎకరాల పట్టా భూమి ఉన్నది. ఇతనికి ఇద్దరూ భార్యలు. మొదటి భార్యకు అయిదుగురు సంతానం అనంతరం భార్య మృతి చెందినముతో రెండవ భార్య అనపర్తి నాగమ్మకు ఇరువురు కుమార్తెలు కలరు. నాగమ్మ కుమార్తెల పెళ్లి కూడా మొదటి భార్య 5 గురు అక్కలు కలిసి వీరి వివాహం చేసినారు. రెండు నెలల క్రితం ముత్తయ్య తన భూమిని ఎవరికి చెప్పకుండా, మరొకరికి అమ్మినట్లు రిజిస్ట్రేషన్ చేయించాడు. తుంగతుర్తి తాసిల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయకముందే మొదటి భార్య ఐదుగురు బిడ్డలు కలిసి, సార్ రిజిస్ట్రేషన్ చేయొద్దని, తాసిల్దార్ వినతి పత్రం అందజేశారు. దీనికి తోడు బిడ్డలు భూమిపై కోర్టులో కేసు కూడా వేయించారు. అయినప్పటికీ తాసిల్దార్ దయానంద్ నియంత పోకడతో, ఆ భూమిని బానోతు భూమిక పేరిట రిజిస్ట్రేషన్ చేశాడు. తండ్రి ముత్తయ్య వారసత్వ భూమిపై తమకు హక్కు కల్పించాలని కోరుతూ మహిళలు జిల్లా కలెక్టర్ వేడుకుంటూ జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్ పై పూర్తిస్థాయిలో విచారణ జరిపి న్యాయం చేయాలని ముత్తయ్య కుమార్తెలైన వడకల లక్ష్మీ, సైదమ్మ ,మరియమ్మ, మల్లమ్మ నాగమ్మ కుటుంబ సభ్యులు కోరుతున్నారు.




# సహకార బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**ఎన్ డిసిసిబి బ్యాంకు డీజీఎం కురువ నాయక్**

తుంగతుర్తి, నవంబర్ 15 నిజం చెపుతాం

నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సహకార కేంద్ర బ్యాంకు జనరల్ మేనేజర్ కురువ నాయక్ అన్నారు. శనివారం తుంగతుర్తి మండల కేంద్రంలోని నల్లగొండ జిల్లా సహకార బ్యాంకు ఆధ్వర్యంలో ఖాతాదారులకు, రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సహకార బ్యాంకుల వల్ల స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. రైతులు, చిరు వ్యాపారులు, స్థానిక ప్రజలు సహకార బ్యాంకు సేవలను ఉపయోగించుకోవాలని, తక్కువ వడ్డీ రేట్లకు రుణాలు అందించే సహకార బ్యాంకు ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. వ్యవసాయ భూమి ఉన్న రైతులకు మార్టిగేజ్ చేసి నూతన గృహ నిర్మాణాలకు రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. అదేవిధంగా సహకార లక్ష్మి ద్వారా తక్కువ వడ్డీకే సీనియర్ సిటిజన్స్ కు రుణాలు పొందవచ్చని పేర్కొన్నారు. ఎక్స్ప్రెస్ గోల్డ్ లోన్ కు ఎటువంటి ప్రాసెసింగ్ చార్జీలు లేకుండా గ్రాము బంగారానికి రూ.5500 ఇవ్వన్నట్లు తెలిపారు. అదేవిధంగా బ్యాంకు నుండి రుణాలు పొందిన రైతుల నుండి రూ.1,67000 లను రికవరీ చేసినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, బ్యాంకు మేనేజర్ శ్రావణ్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ షరీఫ్ బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరులో సాయి గ్రామర్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం



చిలుకూర్ ప్రతినిధి నవంబర్ 16 నిజం చెబుతాం:

చిలుకూరు మండల కేంద్రంలో సాయి గ్రామర్ పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ్ళ భారతదేశ తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జన్మదిన సందర్భంగా బాలల దినోత్సవం సందర్భంగా ఆనవాయితీ గా శనివారం చిలుకూరు మండల కేంద్రంలోని స్థానిక సాయి గ్రామర్ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ స్వపరిపాలన దినోత్సవం నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌని ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి ఎం గురవయ్య హాజరయ్యి ఈ సందర్భంగా మండల విద్యాధికారి గురవయ్య మాట్లాడుతూ. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని పాఠశాలలో మంచి విద్యాబుద్ధులు నేర్చుకొని రేపటి తరానికి ఆదర్శంగా నిలవాలని పాఠశాల కు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులు పాఠశాలలు సోపరిపాలన దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులుగా పాఠ్యాంశాలను బోధిస్తున్న తీరును ఉపాధ్యాయ వేషధారణలో పాఠ్యాలు బోధించే తీరును ప్రశంసించారు. నైతిక విలువలతో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి సమాజాభివృద్ధికి కృషి చేయాలన్నారు.అనంతరం పాఠశాల పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీలు జి. ఉమా, దీప్తి, నిర్మల, బి. ఉమా, కె.వినోద పాల్గొన్నారు.

## మర్రికుంటలో అయ్యప్ప దేవాలయంలో పడిపూజ అన్నదానం



గరిడేపల్లి నవంబర్ 16నిజం చెపుతాం

మండల పరిధిలోని మర్రికుంట అయ్యప్ప దేవాలయంలో దేవాలయ ధర్మకర్త కీర్తిశేషులు కర్ణం నాగయ్య వారి జ్ఞాపకార్థంగా అయ్యప్ప దేవాలయంలో స్వాములకు మహా అన్నదాన కార్యక్రమం కర్ణం నాగయ్య వారి ధర్మపత్ని కర్ణం సరస్వతి వారి కుమారుడు కరణం చంద్రశేఖర్, ధర్మపత్ని రమ్య, వారి కుమారులు దక్షిత్, చెర్రీ, మాలాధారణ స్వాములకు అన్నదాన కార్యక్రమం చేపట్టినారు సాయంత్రం అయ్యప్ప దేవాలయం లో పడిపూజ కార్యక్రమం సీనియర్ గురుస్వామి సంజీవయ్య ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినది అయ్యప్ప స్వామి పదునెట్టాంబడి మెట్ల పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాలాధారణ గురు స్వాములు అయ్యప్ప స్వాములు వారి కుటుంబ సభ్యులను ఆశీర్వదించినారు ఇట్టి పూజా కార్యక్రమంలో సీనియర్ గురుస్వాములు కర్ణం వెంకయ్య గురుస్వామి, పిట్టల రాజలింగయ్య గురుస్వామి, ఉల్లెందుల వెంకటయ్య గురు స్వామి, చెరుకుపల్లి నాగేశ్వరరావు గురుస్వామి, మాలాధారణ స్వాములు గ్రామ ప్రజలు భారీగా పాల్గొన్నారు...

## నైతిక విద్యతోనే సమాజాభివృద్ధి





ఘనంగా ఉపాధ్యాయ స్వపరిపాలన

స్థానిక మాస్టర్ మైండ్స్ పాఠశాలలో శనివారం ఘనంగా ఉపాధ్యాయ స్వపరి పాలన దినోత్సవం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కస్పాండెంట్ పీ కిరణ్ కుమార్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని, నైతిక విలువతో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగి సమాజాభివృద్ధికి కృషి చేయాలన్నారు. అనంతరం పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా భాగంగా టీచర్ పాత్రదారులు పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్, డీఈవో లుగా పి అన్విత ,లక్ష్మీ ప్రసన్న పలువురిని ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయ పాత్రలను పోషించిన శివ వర్షిత, భార్గవి, వేదాక్షరి ,ఆకర్ష్ , అపర్ణ, రక్షిణి తదితరులు పాల్గొన్నారు.



## దాయం రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



తుంగతుర్తి, నవంబర్ 15 నిజం చెపుతాం

తుంగతుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా శనివారం దాయం రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.... ప్రతి సంవత్సరం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తూ వారిని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బోయిని లింగయ్య, ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ యాకయ్య,పాఠశాల ఉపాధ్యాయులు రాజన్న, నవీన్ ప్రసాద్, శ్రీనివాస్, రాజు, సునీత, రవికుమార్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## చిల్లేపల్లి వద్ద ధాన్యం ట్రాక్టర్లకు టోకెన్లను పంపిణీ చేస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఆర్డీవో శ్రీనివాసులు

**నాణ్యమైన ధాన్యం తీసుకవచ్చి మద్దతు ధర పొందాలి**



**జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, ఆర్డీవో శ్రీనివాసులు**

నేరేడుచర్లనవంబర్ 16 ( నిజం చెపుతాం న్యూస్):

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకవచ్చి మద్దతు ధరతో పాటు బోనస్ పొందాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు. శనివారం నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన సందర్భంగా మాట్లాడారు. రైతులు కష్టపడి పండించిన పంటను దళారులకు అమ్ముకోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఆశ్రయించాలన్నారు. ధాన్యంలో ఎటువంటి తేమ లేకుండా తీసుకరావాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ప్రవేటు వ్యక్తుల ధాన్యంను కొనుగోలు కేంద్రాలలో ఆరబోసుకోవడానికి అవకాశం ఇవ్వవద్దన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యంను తూకం వేసి వెంటనే మీకు కేటాయించిన రైస్ మిల్లుకు పంపించాలన్నారు. అనంతరం చిల్లేపల్లి వద్ద కొనసాగుతన్న ధాన్యం ట్రాక్టర్లకు టోకెన్ల పంపిణీ ప్రక్రియను పరిశీలించి పలు సూచనలు చేశారు. ధాన్యంతో వచ్చే ట్రాక్టర్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా టోకెన్లను వెంటనే మంజూరు చేయాలన్నారు. రైతులు కూడ రైస్ మిల్లుల వద్దకు పోయి ఇబ్బందులు పడకుండా టోకెన్లు తీసుకోని మీకు కేటాయించిన రైస్ మిల్లుకు పోయి దిగుమతి చేయాలని కోరారు. అప్పుడే మద్దతు ధర లభిస్తుందన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ సురగి సైదులు, మండల వ్యవసాయ అధికారి జావిద్, జిల్లా సహకార సంఘం ఆడిటర్ నారాయణ శర్మ, సహకార సంఘం సీఈఓ శ్రీనివాస్ ఏఈవోలు నిర్మల స్వాతి మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, కమీషర్ అశోక్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ళ సురేశ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కొణతం చిన్నవెంకటరెడ్డి, కౌన్సిలర్ రణపంగ నాగయ్య, బెల్లంకొండనరసింహారావు సహకార సంఘం డైరెక్టర్ దేవలపల్లి శంకరాచారి , మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పాండునాయక్, రైతులు కిరణ్, సోమయ్య, అశోక్ రెడ్డి వెంకట్ రెడ్డి మలిగ్గి రెడ్డి ఝాన్సీ పీఏసీఎస్, మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## అయ్యప్ప మాలధారణ స్వాములకు అన్న ప్రసాద సమర్పణ..



హుజూర్నగర్ నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో.

నేరేడుచర్ల నవంబర్ 16 (నిజం చెపుతాం న్యూస్):

నేరేడు చెర్ల మండలంలోని కల్లూరు గ్రామంలో ఎంతో నిష్టతో నియమ నిబం నిబంధనలతో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మాలదరించిన స్వాములకు కార్తీక మాసం శనివారం సందర్భంగా హుజూర్నగర్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు గఅన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది,సరికొప్పుల నాగేశ్వరావు గారు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారు కూడా కార్తీక మాస సమయంలో చతుర్మాస దీక్ష లో ఉంటారు కార్తీక మాసం అంటే భారతదేశం అంతా భక్తిశ్రద్ధలతో ప్రజలు పూజలలో పాల్గొంటారు, ఈ కార్తీకమాసంలోనే అయ్యప్ప స్వాములు మాల ధరించి అయ్యప్ప స్వామిని స్మరిస్తూ ఈ నలబై ఒక్క రోజుల దీక్ష చేపడతారు, అయ్యప్ప స్వామి దీక్ష ఎంతో పవిత్రమైనది కఠినమైనది అయ్యప్ప స్వామి మాల వేసుకున్న ప్రతి ఒక్కర్ని నమస్కరిస్తూ, ఈ దీక్ష చేపట్టిన వారు భక్తిశ్రద్ధలతో , ఎదుటి వారి పై గౌరవంతో మెలుగుతారని దీక్ష ఎంతో విశ్వసనీయమైందని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అంజి,కల్లూరు గ్రామంలోని అయ్యప్ప స్వాములు గుడుగుంట్ల బిక్షం, అ నంతు నాగరాజు బుడిగే మట్టయ్య, మేకపోతుల గోపి, రమేష్, వీరాస్వామి మరియు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు,

## ప్రగతి విద్యాలయంలో మాట్లాడుతున్న సివిల్ సర్వీస్ టాపర్ ధీరజ్ రెడ్డి



విద్యార్థులు నిర్దిష్టమైన లక్ష్మాన్ని ఎంచుకోవాలి ధీరజ్ రెడ్డి.

నేరేడుచర్ల, నవంబర్ 16 (ఇజం చెపుతాం న్యూస్):

చిన్న తనం నుంచే విద్యార్థినీ, విద్యార్థులు నిర్దిష్టమైన లక్ష్మాన్ని ఎంచుకోవాలని సివిల్ సర్వీసెస్ టాపర్ పి. ధీరజ్ రెడ్డి సూచించారు. ఆయన శనివారం నేరేడుచర్ల ప్రగతి విద్యాలయంలో విద్యార్థులకు ఏకాగ్రత పెంచుట, భవిష్యత్తులో -అభ్యసించాల్సిన కోర్సులు తదితర అంశాలపై నిర్వహించిన సెమినార్ లో పలు సూచనలు చేశారు. ఎంచుకున్న లక్ష్మాన్ని సాధించడానికి విద్యార్థులు పట్టుదలతో కృషి చేసినప్పుడే ఉన్నత శిఖరాలను చేరుకుంటామని అన్నారు. సమాజ సేవపై ఉన్న మక్కువతోనే తాను సివిల్స్ సర్వీసెస్ ఎంచుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సెమినార్లో ప్రగతి విద్యాలయం డైరెక్టర్ కొప్పుల రంగారెడ్డి, ప్రధానోపాధ్యాయులు కొప్పుల భాస్కర్ రడెణ్డ, విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులుపాల్గొన్నారు

## నిబంధనల ప్రకారం పరీక్షా కేంద్రానికి రావాలి-

ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు వెంట తెచ్చుకోవద్దు-

పరీక్ష కేంద్రాల వద్ద 163 %దీచీూ% (144 సెక్షన్) అమలు-

సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఎస్పి సూర్యాపేట జిల్లా.

కోదాడ, నవంబర్ 16 (నిజం చెపుతాం)

ఆదివారం, సోమవారం రెండు రోజులు పాటు జరిగే గ్రూప్-%×××% రాత పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ పటిష్ట భద్రతా, బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ గారు ఒక ప్రకటనలో తెలిపారు.సూర్యాపేట పట్టణంలో 30, కోదాడ పట్టణంలో 20 పరీక్ష కేంద్రాలు ఉన్నాయి, ఈ కేంద్రాల వద్ద ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకు 163 బి.ఎన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, మరియు చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు మూసి వేయాలని, మరియు పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుంపులుగా చెరవద్దు అని కోరారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ నందు పొందుపరిచిన విధంగా సమయానికి చేరుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి లేదు అన్నారు. కాళ్లకు షూ వేసుకోవద్దు.

## ఏబిసిడి వర్గీకరణ కొరకు మనమంతా ఏకం కావాలి



హుజూర్ నగర్ నవంబర్ 16 నిజం చెపుతాం

తెలంగాణ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆదేశాల మేరకు ఈనెల హైదరాబాదులో జరగబోయే ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సదస్సుకు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని ఏబిసిడి వర్గీకరణ కొరకు నిరంతరం పోరాడతానని మేడి పాపయ్య మాదిగ గారు పిలుపునిచ్చారు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పేదల రవి అధ్యక్షతన హుజూర్నగర్ టౌన్ హాల్లో జరిగిన హుజూర్నగర్ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో రవి మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా బైక్ ర్యాలీ ఈనెల 20వ తారీఖున కోదాడ నియోజకవర్గం నుంచి ప్రారంభం కానుంది కాబట్టి నియోజకవర్గం ఇన్చార్జిలు మండల మండల అధ్యక్షులు గ్రామ గ్రామ కమిటీ అధ్యక్షులు ఈ బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో రావూరి విజయభాస్కర్ మాదిగ రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుకు జానయ్య మాదిగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రి కంటి అంబేద్కర్ మాదిగ రాష్ట్ర సహాయ కార్యదర్శి పిడమర్తి నారాయణ మాదిగ సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మేళ్లచెరువు ముక్కంటి మాదిగ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటయ్య మాదిగ హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి పెద్దపంగా కాటమయ్య మాదిగ హుజూర్నగర్ టౌన్ అధ్యక్షులు రేడపంగు రాము మాదిగ జిల్లా సహాయ కార్యదర్శి కష్టాల సైదులు మాదిగ జిల్లా ఉపాధ్యక్షులు కష్టాల రవీందర్ మాదిగ జిల్లా నాయకులు ఎంపంగు గురుస్వామి మాదిగ నేడింజర్ల మండలం అధ్యక్షుడు మరియు టౌన్ అధ్యక్షులు ఇంజమూరి శ్రీకాంత్ మాదిగ చిలుక బాబు మాదిగ తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# చిత్రోదయం



## యానిమల్‌ను బీట్.. చేయనున్న పుష్ప-2

మరో 19 రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా పుష్ప 2 సందడి మొదలు కానున్న విషయం తెలిసిందే. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, రష్మిక మందన్నా జంటగా నటిస్తున్న ఈ సినిమాకు సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. డిసెంబర్ 05 విడుదల కానున్న ఈ సినిమాకు సంబంధించి ప్రమోషన్స్ ఇప్పటికే స్టార్ట్ అయ్యాయి. రేపు బీహార్ రాజధాని పాట్నాలోని గాంధీ మైదాన్‌లో పుష్ప 2 ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు మేకర్స్. ఇదిలావుంటే ఈ సినిమా రన్‌టైంకి సంబంధించి ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పుష్ప రన్ టైం దాదాపు 3 గంటల కంటే ఎక్కువ ఉండబోతున్నట్లు తెలుస్తుంది. అయితే దీనికి ఇంకా రెండు పాటలతో పాటు ప్యాచ్ వర్క్ యాడ్ చేయాల్సిఉందట. ఇవి కూడా జోడిస్తే.. రన్ టైం 3.40 గంటల వరకు పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే ఈ మధ్య వచ్చిన సినిమాలలో ఇదే అత్యధిక రన్‌టైంతో వచ్చిన సినిమాగా రికార్డులకెక్కుతుంది. ఎందుకంటే ఇంతకుముందు వచ్చిన సందీప్ రెడ్డి వంగా యానిమల్ చిత్రం 3:21 గంటల రన్ టైంతో వచ్చింది.



## ధనుష్‌పై నయక విమర్శలు





లేడి సూపర్ స్టార్ నయనతార తమిళ అగ్ర కథానాయకుడు ధనుష్‌పై విమర్శలు గుప్పించింది. నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైన తన డాక్యుమెంటరీలో నేను నటించిన నానుమ్ రౌడీ దాన్(తెలుగులో నేను రౌడీనే) పాటలు వినియోగించుకోవడానికి అవకాశం ఇవ్వకపోగా.. రూ.10 కోట్లు డిమాండ్ చేస్తున్నాడని తెలిపింది. ఈ సందర్భంగా బహిరంగ లేఖను ఎక్స్ వేదికగా విడుదల చేసింది. నయనతార, విజయ్ సేతుపతి ప్రధాన పాత్రల్లో వచ్చిన చిత్రం నానుమ్ రౌడీ దాన్. ఈ సినిమాకు నయనతార భర్త విఘ్నేష్ శివన్ దర్శకత్వం వహించగా.. వండర్ బేర్స్ బ్యానర్‌పై ధనుష్ ఈ సినిమాను నిర్మించాడు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించిన ఈ సినిమాలోని సాంగ్స్ ఎంత పెద్ద హిట్ అయ్యాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అయితే రీసెంట్‌గా నయనతారపై నెట్‌ఫ్లిక్స్ ఒక డాక్యుమెంటరీని విడుదల చేసింది. దీనికి సంబంధించిన ప్రోమోలో నానుమ్ రౌడీ దాన్ సినిమాలోని పాటలను నయనతార వాడుకున్నందుకు ధనుష్ నయనతారకు నోటీసులు పంపినట్లు తెలుస్తుంది. అంతేగాకుండా రూ.10 కోట్లు డిమాండ్ చేసినట్లు సమాచారం. ఇదే విషయంపై నయనతార ప్రస్తావిస్తూ.. మీరు మీ తండ్రి, సోదరుడి సాయంతో హీరో అయ్యారు. నేను నా రెక్కల కష్టంతో పైకొచ్చాను. నా జీవితంపై నెట్‌ఫ్లిక్స్ డాక్యుమెంటరీ తీస్తోంది. అందులో మీరు నిర్మించిన నానుమ్ రౌడీ దాన్ సినిమాలోని సన్నివేశాలు వాడుకునేందుకు ఎన్‌వోసీ అడిగితే రెండేళ్ల నుంచి తిప్పించుకుంటున్నారు. 3 సెకన్లకు రూ.10 కోట్లు కట్టాలా?' అని ధనుష్‌పై విమర్శలు గుప్పించింది.



## మలయాళ దర్శకుడికి ఓకే చెప్పిన నాని

ప్రస్తుతం 'హిట్ 3' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు నాని. ఈ సినిమా తర్వాత శ్రీకాంత్ ఓదెల సినిమా ఉంటుంది. ఆ తర్వాత సుజిత్ సినిమా. ఇలా క్షణం తీరిక లేకుండా సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నారు నాని. ఇంత బిజీలో కూడా ఆయన మరో దర్శకుడి కథకు ఓకే చెప్పినట్టు ఫిల్మ్ వర్గాల సమాచారం. ఆ దర్శకుడి పేరు విపిన్ దాస్. మలయాళంలో 'జయ జయ జయ హే', 'గురువాయూర్ అంబలనడయిల్' చిత్రాలతో మంచి విజయాలను అందుకున్న దర్శకుడు తను. తాజాగా ఆయన చెప్పిన కథ.. నానికి బాగా నచ్చడంతో ఆ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని తెలుస్తున్నది. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, హరీష్ పెద్ది ఈ సినిమాను నిర్మించనున్నట్టు సమాచారం. 2026లో ఈ సినిమాను సెట్స్‌కి వెళ్లే అవకాశం ఉంది.



## ఆఫర్ ఇస్తానంటే.. వార్నింగ్ ఇచ్చి వచ్చేశా..?



కావ్యా థాపర్

టాలీవుడ్ బిజీ హీరోయిన్స్‌లో కావ్యా థాపర్ ఒకరు. ఓటీటీ మూవీ 'ఏక్ మినీ కథ' ఆమె తొలిహిట్ కాగా, ఫస్ట్ థియేటర్ హిట్ 'ఊరుపేరు భైరవకోన'. పూరీ జగన్నాథ్ 'డబుల్ ఇస్మార్ట్', రవితేజ 'ఈగల్', గోపీచంద్ 'విశ్వం' సినిమాలతో బిజీ హీరోయిన్‌గా అవతరించింది కావ్యా థాపర్. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ ప్రారంభంలో ఎదురైన చేదు అనుభవం గురించి ఆమె మాట్లాడుతూ 'నేను నటిని కావడం మా నాన్న కల. ఆ కల నిజం చేయడానికే మోడలింగ్‌లోకి అడుగుపెట్టా. మోడల్‌గా వచ్చిన గుర్తింపే, తర్వాత కాలంలో నన్ను హీరోయిన్‌ని చేసింది. కెరీర్ పరంగా ఇప్పుడు సంతృప్తిగా ఉన్నా. భవిష్యత్ కూడా ఆశాజనకంగానే ఉంది. అయితే, నాకు ఈ స్థాయి తేలిగ్గా రాలేదు. కెరీర్ ప్రారంభంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నా. మోడలింగ్ చేస్తున్న కొత్తలో ఓ వ్యక్తి ఆఫర్ ఇస్తానని నన్ను తన ఆఫీస్‌కి పిలిచాడు. తీరా వెళ్లాక, 'కమిట్మెంట్ ఇస్తే నాలుగు యాడ్స్ ఆఫర్ ఇస్తా..' అన్నాడు. నాకు అలాంటివి ఇష్టం ఉండదనీ, మరోసారి పిలవొద్దని వార్నింగ్ ఇచ్చి తిరిగొచ్చేశాను. గ్లామర్ ఫీల్డ్‌లో ఇలాంటివి సహజమని అప్పుడే అర్థమైంది. అందుకే.. బలహీనతలకు దూరంగా.. ఆత్మగౌరవంతో ముందుకెళ్లాలని నిర్ణయించుకున్నా. దేవుడి దయవల్ల ఆ తర్వాత నాకు అలాంటి అనుభవాలేం ఎదురుకాలేదు.'అంటూ చెప్పుకొచ్చింది కావ్య థాపర్.

## మైక్ టైసన్‌ను మట్టి కరిపించిన 27 ఏళ్ల యూట్యూబర్



యూట్యూబర్ బాక్సర్‌గా మారిన 27 ఏళ్ల జేక్ పాల్ ప్రముఖ బాక్సర్‌లలో ఒకరైన 58 ఏళ్ల మాజీ హెవీవెయిట్ ఛాంపియన్ మైక్ టైసన్‌ను ఓడించాడు. డల్లాస్ కౌబాయ్స్ హోమ్ గ్రౌండ్‌లో ఈ మ్యాచ్ జరిగింది. 27 ఏళ్ల జేక్ పాల్ కీలక మ్యాచ్‌లో టైసన్‌ను ఓడించాడు ఏకగ్రీవ నిర్ణయంతో జేక్ పాల్ గెలిచాడు. మ్యాచ్ ఆశించిన స్థాయిలో ఉత్కంఠగా సాగలేదు. మ్యాచ్‌కు ముందు ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. కానీ, మ్యాచ్ తర్వాత ఇద్దరూ ఒకరినొకరు గౌరవించుకోవడం కనిపించింది. ఆఖరి గంట మోగడానికి ముందు, పాల్ కూడా టైసన్‌కు వంగి గౌరవం ఇచ్చాడు. న్యాయనిర్ణేతలు 80-72, 79-73, 79-73 తేడాతో జేక్ పాల్‌ను విజేతగా ప్రకటించారు. టైసన్ ప్రారంభంలో దూకుడు వైఖరిని అవలంభించాడు. కొన్ని మంచి పంచ్‌లు చేశాడు, కానీ మిగిలిన సమయంలో టైసన్ పెద్దగా దాడి చేయలేకపోయాడు. 58 ఏళ్ల టైసన్ తన 20 ఏళ్ల కెరీర్‌లో మొదటి సారి ప్రొఫెషనల్ ఫైట్‌లో పెద్దగా ఏమీ ప్రభావం చూపలేకపోయాడు. ఆరంభం తర్వాత పాల్ మరింత దూకుడుగా కనిపించాడు, కానీ అతని పంచ్‌లు అంత ప్రభావవంతంగా లేవని నిరూపించాడు. ఇద్దరి మధ్య వయసు తేడా స్పష్టంగా కనిపించింది.బౌట్ అనంతరం మైక్ టైసన్, జేక్ పాల్ మామూలుగానే అభివాదం చేసుకున్నారు. ఇదిలా ఉండగా.. 2005లో కెవిన్ చేతిలో ఓటమి తర్వాత మైక్ టైసన్ ప్రొఫెషనల్ బాక్సింగ్‌కు గుడ్‌బై చెప్పిన విషయం తెలిసిందే. ఇప్పుడు జరిగిన బౌట్‌లో తలపడటం కోసం మైక్ టైసన్ సుమారు రూ.168 కోట్లు, జేక్ పాల్ దాదాపు రూ.337 కోట్లు పొందనున్నట్లు సమాచారం. ఈ పోరాటం వాస్తవానికి జూలై 20న జరగాల్సి ఉంది, అయితే టైసన్ అనారోగ్యం కారణంగా దానిని వాయిదా వేయాల్సి వచ్చింది. టైసన్ కడుపులో పుండుతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరాడు.

# క్రీడోదయం

## తుది జట్టులో నితీశ్‌కు ఛాన్స్ ఇవ్వండి



సొంతగడ్డపై న్యూజిలాండ్ చేతిలో ఘోర పరాజయాన్ని చవిచూసిన భారత్ మరో టెస్టు సిరీస్ సమరానికి సిద్ధమవుతోంది. నవంబర్ 22 నుంచి ఆస్ట్రేలియాతో అయిదు టెస్టుల సిరీస్ ఆడనుంది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ (2024-25)లో టీమిండియాకు ఇదే చివరి సిరీస్. డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరాలంటే రోహిత్ సేన ఈ సిరీస్ అత్యంత కీలకం. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని కనీసం 4-0తో విజయం సాధిస్తే ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడకుండా భారత్ ఫైనల్‌కు చేరుకోగలదు. మరోవైపు ఆస్ట్రేలియాకు కూడా ఈ సిరీస్ ఎంతో కీలకం కానుంది. శ్రీలంక సిరీస్‌తో కలిపి ఆడాల్సిన ఏడు మ్యాచ్‌ల్లో అయిదు విజయాలు సాధించాల్సి ఉంది. దీంతో సిరీస్ హోరాహోరీగా సాగడం ఖాయంగా అనిపిస్తోంది. అయితే గత రెండు ఆస్ట్రేలియా పర్యటనలో భారత్ విజయఢంకా మోగించినప్పటికీ, ప్రస్తుతం ఫేవరేట్‌గా బరిలోకి దిగుతున్నప్పటికీ.. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని అందుకోవాలంటే భారత్ తీవ్రంగా శ్రమించాల్సిందే. టాస్, తుది జట్టు ఎంపిక నుంచి ఫీల్డింగ్ మోహరింపు వరకు పదునైన వ్యూహాలతో బరిలోకి దిగాల్సి ఉంది. అయితే ఈ క్రమంలో టీమిండియా మేనేజ్మెంట్‌కు తుదిజట్టు ఎంపిక గురించి మాజీ కోచ్ రవిశాస్త్రి కీలక సూచనలు చేశాడు. కోచ్‌గా ఆస్ట్రేలియా పర్యటనలో కంగారూలను ఓడించిన అనుభవం రవిశాస్త్రికి ఉంది. అయితే ఈ ప్రముఖ వ్యాఖ్యాత.. రోహిత్ గైర్హాజరీ అయితే భారత తుదిజట్టు ఎంపిక ఎలా ఉండాలో వివరించాడు. ఆస్ట్రేలియాలో ఇండియా-ఏ తరఫున అభిమన్యు ఈశ్వరన్ నిరాశపరిచాడని, రోహిత్ గైర్హాజరీలో ఈ యువ ప్లేయర్‌ను ఓపెనర్‌గా పంపవద్దని చెప్పాడు. గత పర్యటనలో ఓపెనర్‌గా అనుభవం ఉన్న శుభ్‌మన్ గిల్‌ను యశస్వీ జైస్వాల్‌కు తోడుగా బరిలోకి దించాలని సూచించాడు. కేఎల్ రాహుల్‌ను వన్‌డౌన్‌లో పంపాలని రవిశాస్త్రి తెలిపాడు. ఫామ్, పరుగులను లెక్కలోకి తీసుకోకుండా కాళ్ల కదలికలు, టెక్నిక్ ఆధారంగా మూడో స్థానంలో రాహుల్‌కు అవకాశం ఇవ్వాలని అన్నాడు. ఆ తర్వాతి బ్యాటింగ్ ఆర్డర్‌లో విరాట్ కోహ్లి, రిషభ్ పంత్, ధ్రువ్ జురెల్‌ను వరుసగా పంపించాలని పేర్కొన్నాడు. ఇండియా-ఏ తరఫున అదరగొట్టిన ధ్రువ్ జురెల్‌ను స్పెషలిస్ట్ బ్యాటర్‌గా తుదిజట్టులో సెలక్ట్ చేయాలని వెల్లడించాడు. కేవలం ఒక్క స్పిన్నర్‌ను మాత్రమే తీసుకోవాలని, అలాగే పేస్ ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డికి ప్లేయింగ్-11లో అవకాశం ఇవ్వాలని సూచించాడు. రవీంద్ర జడేజా లేదా వాషింగ్టన్ సుందర్‌లలో ఒకరికి అవకాశం ఇవ్వాలని రవిశాస్త్రి అన్నాడు. జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్‌లతో పాటు నితీశ్ రెడ్డి పేస్ బాధ్యతల పంచుకుంటాడని తెలిపాడు. నితీశ్ మంచి స్పెల్స్‌తో పాటు బ్యాటింగ్ చేయగలడని, గత పర్యటలో శార్దూల్ ఠాకూర్ పోషించిన పాత్రను సమర్థవంతంగా నిర్వర్తించగలడని శాస్త్రి తెలిపాడు. రవిశాస్త్రి సూచించిన భారత తుది జట్టు: శుభ్‌మన్ గిల్, యశస్వీ జైస్వాల్, కేఎల్ రాహుల్, రిషభ్ పంత్, ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా/వాషింగ్టన్ సుందర్, నితీశ్ కుమార్ రెడ్డి, జస్‌ప్రీత్ బుమ్రా, ఆకాశ్ దీప్, మహ్మద్ సిరాజ్.

## నా బేసిక్స్‌ను కొనసాగిస్తూ ప్రశాంతంగా బ్యాటింగ్ చేశాను

**తెలుగు కుర్రాడు తిలక్ వర్మ**



జొహానెస్‌బర్గ్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన ఆఖరి టీ20లో భారత్ ఘన విజయం సాధించింది. 135 పరుగుల తేడాతో నెగ్గి నాలుగు టీ20ల సిరీస్‌ను 3-1తో కైవసం చేసుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో వికెట్ నష్టానికి 283 పరుగుల భారీ స్కోరు చేసింది. తిలక్ వర్మ (120 నాటౌట్‌బీ 47 బంతుల్లో, 9 ఫోర్లు, 10 సిక్సర్లు), సంజు శాంసన్ (109 నాటౌట్‌బీ 56 బంతుల్లో, 6 ఫోర్లు, 9 సిక్సర్లు) అజేయ శతకాలతో విధ్వంసం సృష్టించారు. అభిషేక్ శర్మ (36బీ 18 బంతుల్లో, 2 ఫోర్లు, 4 సిక్సర్లు) పరుగులు చేశాడు. సిపామ్లా (1/58) ఒక్క వికెట్ తీశాడు. అనంతరం కొండంత లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా 18.2 ఓవర్లలో 148 పరుగులకే కుప్పకూలింది. హెన్రిచ్ క్లాసెస్ (43బీ 29 బంతుల్లో, 3 ఫోర్లు, 2 సిక్సర్లు), డేవిడ్ మిల్లర్ (36బీ 27 బంతుల్లో, 2 ఫోర్లు, 3 సిక్సర్లు) టాప్ స్కోరర్లు. భారత బౌలర్లలో అర్షదీప్ సింగ్ (3/20) మూడు వికెట్లు, వరుణ్ చక్రవర్తి (2/42), అక్షర్ పటేల్ (2/6) చెరో రెండు వికెట్లు, హార్దిక్, రమన్‌దీప్, రవి బిష్ణోయ్ తలో వికెట్ తీశారు. తెలుగు కుర్రాడు తిలక్ వర్మకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు దక్కింది. అయితే వరుస సెంచరీలతో చెలరేగుతున్న తిలక్ శతక సంబరాలు భిన్నంగా ఉన్నాయి. సాధారణంగా ప్రతి ప్లేయర్ సెంచరీ తర్వాత హెల్మెట్, బ్యాటుతో అభిమానులకు అభివాదం చేస్తుంటాడు. మరికొందరు ఆటగాళ్లు ఆవేశంగా, ప్రత్యేకమైన మార్క్‌లతో సెలబ్రేషన్స్ చేస్తుంటారు. కానీ తిలక్ వర్మ ఆవేశంగా సంబరాల అనంతరం, ఒక చేతిని తన చెవి వద్ద, మరో చేతిని ఆకాశం వైపు చూస్తూ సెలబ్రేషన్స్ చేశాడు. అలా ఎందుకు చేశాడో మ్యాచ్ అనంతరం తిలక్ వివరించాడు."గతేడాది ఇదే మైదానంలో తొలి బంతికే డకౌటయ్యాను. ఇక ఈ ఇన్నింగ్స్ జట్టుకు, సిరీస్ సాధించడానికి ఎంతో కీలకంగా మారింది. గత మ్యాచ్‌లో తగ్గట్లుగానే నా బేసిక్స్‌ను కొనసాగిస్తూ ప్రశాంతంగా బ్యాటింగ్ చేశాను.

# మానవత్వం చాటుకున్న హైటెక్ కాలనీ వాసులు



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) నవంబర్ 16: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంజునగర్ బిసి కాలనీలో నివాసం ఉంటున్న గర్మిళ్ల రమేష్ భార్య రజిత ఈనెల 8వ తేదీన చనిపోవడం జరిగింది. బీసీ కాలనీ మెయిన్ రోడ్ లో ఉన్న సెలూన్ ని రమేష్ నడుపుతూ జీవనాన్ని కొనసాగిస్తున్నాడు. గత కొన్ని రోజుల క్రితం రమెష్ భార్య అయిన రజితకి కుక్క కరవడంతో యశోద ఆస్పటల్ లో వైద్యం చేస్తుండగా కోమాలోకి వెళ్లి, బాడీ అంత విషమించి ఆమె చనిపోవడం జరిగింది . ఈ విషయం తెలుసుకున్న సమీప కాలనీవాసులు 26 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబానికి అందించి, పరామర్శించటం జరిగింది.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తూడి భాస్కర్ రెడ్డి, బొమ్మకంటి పవన్, సామల లక్ష్మా రెడ్డి, క్యాతం సతీష్ కుమార్, కుప్పాల ప్రబాకర్, పిన్నింటి శ్రీనివాసరావు, రత్నం రోషి రెడ్డి, గోపతి రాజు, తోటపల్లి వైకుంఠం, చల్ల రవీందర్ రెడ్డి, పసునూటి సుమన్, పోతునూరి శశికాంత్, పంచానేని రాము తదితరులు కాలనీ వాసులు పాల్గొనడం జరిగింది.

# గ్రూప్-3 పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్

రామగుండం నవంబర్ 16. (నిజం చెపుతా%శీ%) పరీక్ష కేంద్రాల్లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు, ఎలక్ట్రానిక్ వాచ్లకు అనుమతి లేదు.గోదావరిఖని సబ్ డివిజన్ వ్యాప్తంగా 07 సెంటర్ల లో పరీక్ష రాయనున్న అభ్యర్థులు,ఒక్క నిమిషం ఆలస్యమైన పరీక్ష కేంద్రంలోనికి అనుమతి లేదు. పరీక్షా కేంద్రాల వద్ద( 144 సెక్షన్) 163 బిఎన్ఎస్ సెక్షన్ అమలు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టి.జి.పి.యస్.సి.) ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్ %-%3 పరీక్షకు పోలీసు శాఖ తరపున్న అన్నిరకాల భద్రత పరమైన ఏర్పాట్లు చేసినట్లు గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, ఒక ప్రకటనలో తెలియజేశారు. సబ్ డివిజన్ పరిధి రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జె ఎన్ టి యు హెచ్ యూనివర్సిటీ ఆఫ్ ఇంజనీరింగ్ మంథని. గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జెడ్ పి హెచ్ ఎస్, గర్ల్స్ గోదావరిఖని అశోక్ నగర్,శ్రీ చైతన్య డిగ్రీ %ఊ% పీజీ కాలేజ్ గోదావరిఖని,ప్రభుత్వ జూనియర్ కాలేజ్ (గర్ల్స్ ) గోదావరిఖని, ఎన్టిపిసి పోలీస్ స్టేషన్ పరిధిలోని సెంట్ క్లియర్ స్కూల్ జ్యోతి నగర్ ఎన్టిపిసి, జెడ్ పి హెచ్ ఎస్ ఎన్టిపిసి మొత్తం 07 సెంటర్లలో అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని, పరీక్షకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా,అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద (144 సెక్షన్)163 %దీచీూ% సెక్షన్ అమలులో ఉంటుదని,పరీక్ష కేంద్రం పరిసర ప్రాంతాలలో సభలు,ఊరేగింపులు, ర్యాలీలు లాంటివి నిర్వహించ కూడదని, అనవసరంగా గుంపులు గుంపులుగా ఎవ్వరూ కూడా పరీక్ష కేంద్రం పరిసరాలలో తిరగటానికి అనుమతి లేదన్నారు.పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతాల్లో ఎలాంటి జిరాక్స్ షాపులు తెరిచి ఉంచరాదని షాపు యజమానులకు సూచించారు. అభ్యర్థులకు సూచనలు:-పరీక్ష రోజున అభ్యర్థులు ఉదయం 8:30 గంటల నుండి, ఉదయం సెషన్‌కు మరియు మధ్యాహ్నం 1:30 నుండి మధ్యాహ్నం సెషన్‌కు పరీక్షా కేంద్రంలోకి ప్రవేశించడానికి అనుమతించబడతారని,పరీక్ష మొదలు సమయం తర్వాత ఒక నిమిషం ఆలస్యంగా వచ్చిన ఎవ్వరిని లోపలికి అనుమతించడం జరగదు. ఎగ్జామ్ కు వచ్చిన అభ్యర్థులు హాల్ టికెట్ నందున్న నియమనిబంధనాలు తప్పకుండా పాటించాలన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు,ఒక కలర్ ఫోటో,ఒరిజినల్ ఆధార్ కార్డు/ డ్రైవింగ్ లైసెన్స్/ఉద్యోగి గుర్తింపు కార్డ్/ఓటర్ గుర్తింపు కార్డ్ ఏదైనా ఒకటి తప్పనిసరిగా తీసుకొని రావాల్సి ఉంటుందని అన్నారు. అభ్యర్థులు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాన్ని ముందస్తుగా చూసుకున్నట్లైతే,పరీక్ష రోజు పరీక్ష కేంద్రానికి సులువుగా చేరుకోవచ్చు. ఎగ్జామ్ రాయడానికి (బబ్లింగ్) బ్లాక్ లేదా బ్లూ బాల్ పెన్ను మాత్రమే అనుమతిస్తారని అన్నారు. ఎగ్జామ్స్ హాల్ లోనికి మొబైల్ ఫోన్స్, స్మార్ట్ వాచ్,కాలిక్యులేటర్స్, వైట్ పేపర్స్, పెన్ డ్రైవ్స్,టాబ్లెట్స్, హియరింగ్ సొల్యూషన్స్ సంబంధించిన గాడ్జెట్స్ అనుమతించడం జరగదన్నారు.



ఎగ్జామ్ పూర్తి అయిన తర్వాత ఒంటిగంట వరకు ఎవ్వరిని బయటకు పంపడం జరగదని,అభ్యర్థులు ఎగ్జామ్ రాసిన తర్వాత ప్రశ్నాపత్రం తమతో పాటు, తీసుకువెళ్ళడానికి వీలుగా ఉంటుంది అన్నారు. అభ్యర్థులు ఎవరైనా మాల్ ప్రాక్టీస్,మాస్ కాపింగ్ చేసినట్లు తేలితే చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు.

# యూనివర్సిటీ కన్వకేషన్ స్నాతకోత్సవ కార్యక్రమానికి ఆహ్వానం



కల్వకుర్తి ప్రతినిధి సిద్ధిక్ నవంబర్ 16 ( నిజం చెపుతాం ): గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ చైర్మన్ డా. మ్యాన్యువల్ ని భారత దేశ రాజధాని ఢిల్లీ లో మర్యాద పూర్వకంగా కలిసిన యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్. డాక్టర్. ఆరిఫ్ హైదరాబాద్ లో జరిగే యూనివర్సిటీ కన్వకేషన్ స్నాతకోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరు కావాలని ఆహ్వానం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా హైదరాబాద్ లో జరిగే కార్యక్రమానికి వివిధ రంగాల ప్రముఖులు హాజరవాతున్నారని తెలిపారు.

# విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి...

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 16 (నిజం చెపుతాం)ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఇప్పటి నుండే కార్యాచరణ మొదలు పెట్టాలి.వనపర్తి జిల్లా కే.జి.బి.లు, ఆశ్రమ పాఠశాలల నుండి విద్యార్థులు ఐ. ఐ.టి., ఎన్. ఐ.టి. మెడికల్ సీట్లు సంపాదించాలి.చదువుకుంటున్న ప్రతి విద్యార్థి పరీక్షకు హాజరు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.ఈ విద్యా సంవత్సరంలో వనపర్తి జిల్లాలోని కే.జి.బి.వి లు, ఆశ్రమ పాఠశాలలు, సంక్షేమ పాఠశాలల్లో చదువుకుంటున్న ఏ ఒక్క విద్యార్థి పదవ తరగతి, ఇంటర్మీడియట్ లో ఫెయిల్ కాకుండా డిసెంబర్ 1 నుంచే ప్రత్యేక తరగతులు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో కే.జి.బి.వి,ఆశ్రమ పాఠశాలలు,బెస్ట్ ఎవెలబుల్ పాఠశాలల స్పెషల్ ఆఫీసర్లు, ప్రిన్సిపాల్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.గత విద్యా సంవత్సరంలో ఆయా విద్యాలయాలు,పాఠశాలల నుండి 10 వ తరగతి, ఇంటర్మీడియట్ లో ఉత్తీర్ణత వివరాలను పరిశీలించారు. గత సంవత్సరం ఆయా విద్యాలయాల్లో విద్యార్థులు ఫెయిల్ కావడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.గత సంవత్సరం ఫలితాల ఆధారంగా చేసుకొని ఎక్కువ మంది విద్యార్థులు ఏ సబ్జెక్టులో ఫెయిల్ అయ్యారు అందుకు గల కారణాలు ఎంటి, ఇప్పుడు ఏ విద్యార్థి ఏ సబ్జెక్టు లో వెనుకబడి అన్నాడో తెలుసుకొని వెనుకబడిన విద్యార్థులకు డిసెంబర్ 1 నుంచే ప్రత్యేక తరగతి నిర్వహించాలని స్పెషల్ ఆగిసర్లను ఆదేశించారు. ఈ సారి ఒక్క విద్యార్థి ఫెయిల్ కాకుండా చూసుకోవాలని, అదేసమయంలో చురుకుగా ఉన్న విద్యార్థులను గుర్తించి వారిని మరింత ప్రోత్సహించాలని సూచించారు.చురుకైన విద్యార్థుల జాబితా తయారు చేయాలని వారిని ఐఐటి, ఎన్. ఐ.టి, ఉస్మానియా మెడికల్ క్యాంపస్ లను సందర్శించి స్ఫూర్తి పొందేందుకు కార్యాచరణ చేపట్టాలని జిల్లా విద్యా శాఖ అధికారిని ఆదేశించారు.ప్రభుత్వ విద్యాలయాల్లో చదివిన వనపర్తి విద్యార్థులు ఐఐటి, ఎన్. ఐ.టి, ఉస్మానియా మెడికల్ క్యాంపస్ లో సీటు పొందే విధంగా సన్నద్ధం చేయాలని సూచించారు. దీనికొరకు జిల్లా యంత్రాంగం నుండి ఎలాంటి సహకారం కావాలన్న అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.విద్యార్థులలో స్ఫూర్తి నింపడానికి డాక్టర్లు, అడిషనల్ కలక్టర్, తాను సైతం వచ్చి విద్యార్థులతో మాట్లాడి స్ఫూర్తి నింపేందుకు ప్రతి శుక్రవారం ఒక గంట సమయం శేషన్ ఏర్పాటు చేయాలని సూచించారు.వార్షిక పరీక్షలు మార్చిలో ఉంటాయని అనంతరం ఏప్రిల్ నుండి వివిధ కళాశాలల్లో చెరికకు పోటీ పరీక్షలు ఉంటాయి కాబట్టి ఇప్పుడు చాలా విలువైన



సమయమని ఈ సమయాన్ని ఇప్పటి నుంచే సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, డి.ఈ.ఒ గోవింద రాజులు,జి.సి.డి. ఒ శుభలక్ష్మీ, కే.జి.బి.వి ల స్పెషల్ ఆఫీసర్లు, ప్రిన్సిపాల్ లు, తదితరులు పాల్గొన్నారు.

# వి.ఎచ్ తో ఎమ్మెల్యే ప్రత్యేక భేటీ

## - మాణిక్ రావ్ ఠాక్రే ప్రచార సరళి పై సుదీర్ఘ చర్చ



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 16 (నిజం చెపుతాం)మహారాష్ట్ర రాష్ట్రంలో జరిగే ఎమ్మెల్యే ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి. హనుమంత రావు కి శనివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు దీగ్రాస్ నియోజకవర్గంలో అలయన్స్ పార్టీల అభ్యర్థిగా పోటీ చేసిన మాణిక్ రావు ఠాక్రే గెలుపే లక్ష్యంగా చేపట్టిన ప్రచార సరళి పై సుదీర్ఘంగా చర్చించారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి భారీ బహిరంగ సభ ఏర్పాటును అభ్యర్థి మాణిక్ రావ్ ఠాక్రే తో కలిసి వారు పరిశీలించారు.

# ఐక్యత ఫౌండేషన్ మెగా ఉచిత కంటి వైద్య శిబిరం

**- టాస్క్ - సి .ఓ .ఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**- ఈనెల(నవంబర్) 19 నుండి 27 వరకు ఆమనగల్ మండల కేంద్రంలోని కంటి వైద్య శిబిరం ఏర్పాటు.**

**- శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్ నందు ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న మెగా ఉచిత కంటి వైద్య శిబిరాం.**

**- కల్వకుర్తి నియోజకవర్గ ప్రాంత ప్రజలందరు సద్వినియోగం చేసుకోగలరు.**

**- ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వర ప్రసాద్ రెడ్డి**




కల్వకుర్తి ప్రతినిధి సిద్ధిక్ నవంబర్ 16 ( నిజం చెపుతాం ):- అమనగల్ పట్టణ కేంద్రంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి సంబంధించిన సమావేశంలో పాల్గొన్న సుంకిరెడ్డి వర ప్రసాద్ రెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరానికి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది,ఈ సందర్భంగాసుంకిరెడ్డి వర ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గ ప్రాంత ప్రజలు అందరూ ఈనెల 19 మంగళవారం నుండి 27 బుధవారం వరకు ప్రతి రోజూ ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు కొనసాగుతుంది అని,ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ కంటి వైద్య నిపుణులు శంకర నేత్రాలయ వారిచే నిర్వహిస్తున్న కంటి వైద్య శిబిరంలో ఉచిత కంటి పరీక్షలతో పాటు,కంటి శుక్లాలకు సంబంధించిన సర్జరీలు కూడా చేయబడును అని ఈ శిబిరం తొమ్మిది రోజుల పాటు కొనసాగుతుందని.ఈ కంటి వైద్య శిభిరం ఆమనగల్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్ నందు (కల్వకుర్తి రోడ్)నిర్వహిస్తున్నామని, నియోజకవర్గ ప్రాంత ప్రజలుఅందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి క్యాంప్ కి హాజరయ్యే వారందరు ఒక కాపీ ఆదార్ కార్డు జిరాక్స్ తీసుకొని రాగలరని కోరారు.ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి తో పాటు ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు,శ్రీనివాస్ రెడ్డి,కరుణాకర్ గౌడ్,మల్లేష్ నాయక్,శ్రీను,కొండల్ రెడ్డి,అభినవ్ రెడ్డి,మల్లయ్య,కొండల్ యాదవ్,రఘు,గణేష్,శేఖర్,శ్రీపతి రాజు,విజయ్,నాగిల్ల శివ,కాకి శివ,కళ్యాణ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాలకు హాజరైన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 16 (నిజం చెపుతాం) బి.ఆర్.ఎస్ కార్యకర్తల వివాహాలకు హాజరైన మాజీ మంత్రి వనపర్తి మండలం చందాపూర్ గ్రామానికి చెందిన బీ ఆర్ యస్ పార్టీ నాయకులు బాలరాజు కుమార్తె శిల్ప వివాహానికి హాజరైన రాష్ట్ర మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.మరియు మెంటెంపల్లి గ్రామానికి చెందిన బీ ఆర్ యస్ పార్టీ నాయకులు రాములు కుమారుడు సుజన్ వివాహానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వధూవరులను ఆశీర్వదించారు.నిరంజన్ రెడ్డి వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్,మండల పార్టీ అధ్యక్షుడు కె. మాణిక్యం,మహేశ్వర్ రెడ్డి,విష్ణు సాగర్,చిట్యాల రాము,గ్రామ అధ్యక్షులు నాగరాజు, రామకృష్ణ , తదితరులు పాల్గొన్నారు.

# సోమవారం నాటి ప్రజావాణి రద్దు

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 16 (నిజం చెపుతాం నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్ 3 పరీక్షలు నిర్వహించనున్నందున 18వ తేదీన సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని వనపర్తి జిల్లాలో రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు. అధికారులు అందరూ గ్రూప్ 3 పరీక్షల నిర్వహణలో ఉంటారని అందువల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ రద్దు విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులు తీసుకొని దూర ప్రాంతాలను నుండి వ్యయ ప్రయాసలకు ఓర్చి ఎవరు కలక్టరేట్ కు రావద్దని సూచించారు.

# గ్రూప్-3 పరీక్షలను పక్కడబందీగా నిర్వహించాలి

## - అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 16 (నిజం చెపుతాం) శనివారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో గ్రూప్-3 పరీక్షల నిర్వహణకు సంబంధించి ప్రత్యేక అధికారులు, రూట్ ఆఫీసర్లు,అన్ని పరీక్ష కేంద్రాల చీఫ్ సూపర్డెంట్లు,డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్లతో సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్ 3 పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు నిబంధనలు తుచ తప్పకుండా పాటించాలని ఆదేశించారు. విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి ఉదయ 8.30 నుండి 9.30 వరకు అనుమటించాలని, ,9.30 కు గేట్లు మూసివేయాలని ఆదేశించారు. మధ్యాహ్నం పరీక్షకు 1.30 నుండి 2.30 వరకు పరీక్ష కేంద్రంలో అనుమతించి 2.30 గంటలకు గేట్లు మూసివేయాలని ఆదేశించారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు ఉండేలా చూడాలన్నారు.ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. సంబంధిత అధికారుల సమక్షంలో ప్రశ్నాపత్రాలను సీసీ కెమెరా ముందే ఓపెన్ చేయాలని చీఫ్ సూపరింటెండెంట్ లకు సూచించారు. పరీక్షా హాల్లోకి విద్యార్థి హాల్ టికెట్, పెన్ను, ఏదైనా గుర్తింపు కార్డు తప్ప మరే వస్తువులు పరీక్ష కేంద్రంలోకి అనుమతించరాదని ఆదేశించారు.



ప్రతి అభ్యర్థికి బయోమెట్రిక్ హాజరు తప్పనిసరిగా తీసుకోవాలని, జీరాక్ష్ సెంటర్లో మూసి ఉంచే విధంగా చూడాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రం పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు చేయాలని సూచించారు.వనపర్తి జిల్లాలో 8312 మంది విద్యార్థులు గ్రూప్ 3 పరీక్షలు సజావుగా రాసేందుకు 31 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.సమావేశంలో గ్రూప్ 3 పరీక్ష ప్రాంతీయ సమన్వయకర్త రామ్ నరేష్ యాదవ్, చీఫ్ సూపర్డెంట్లు, రూట్ ఆఫీసర్లు,డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన వనపర్తి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కొత్త కాపు రామకృష్ణారెడ్డి



పెద్దమందడి మండల రిపోర్టర్ నవంబర్ 16(నిజం చెపుతాం ) పెద్దమందడి మండలంలోనీ, వెల్టూర్ గ్రామంలో వివర్స్ కాలనీ, మరియు గట్ల ఖానాపూర్ గ్రామంలో , ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను శనివారం వనపర్తి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కొత్త కాపు రామకృష్ణారెడ్డి స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఇబ్బంది పడవద్దు అని దళారులతో మోసపోకుండా, వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ప్రతి ఒక్క వరి గింజ ధాన్యాన్ని కూడా మన ప్రభుత్వం కొంటుందని చెప్పి తెలియజేశారు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కొరకు ఎప్పటికీ రుణపడి ఉంటుందని కొనియాడారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ టి.రఘు ప్రసాద్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అర్.జగదీశ్వర్ రెడ్డి (బంగ్లా బాబు), నరాల విజయ్ కుమార్, గొంది గోవర్ధన్ రెడ్డి, ఉప్పరి రాంచంద్రయ్య,అన్నెల వెంకటయ్య, ఆవుల వెంకటన్న, బాలునర్షయ్య, నాగిరెడ్డి, జిఎల్. అనంతరెడ్డి, మిల్లర్ రాజు, కృష్ణ, రైతులు,మరియు, ఐకెపి సిబ్బంది ఏపీఎం నాగమణి, సీసీ.రాణి, శాంతా , లక్ష్మి, మహేశ్వరీ, ఎన్.నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# లగచర్ల రైతులది దాడి కాదు తిరుగుబాటు...

- మాజీ జెడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్.
- లగచర్ల గిరిజనుల పై రేవంత్ సర్కార్ అక్రమంగా పెట్టిన కేసులను వెంటనే వెనక్కి తీసుకోవాలి.
- రిమాండ్ తరలించిన గిరిజనులను వెంటనే విడుదల చేయాలి.
- కల్వకుర్తి నియోజకవర్గం నుండి దాదాపు 2000 మంది గిరిజనులతో కొడంగల్ చౌరస్తాలో రాస్తారోకో చేస్తాం.
- గిరిజనులపై రేవంత్ రెడ్డి సర్కార్ కక్షపూరిత కుట్ర.
- అమాయక ప్రజల భూములు లాక్కొని అల్లుడికి కట్టుబెట్టే ప్రయత్నం.




కల్వకుర్తి కడ్తాల్ ప్రతినిధి సిద్దిక్ నవంబర్ 16 ( నిజం చెపుతాం ):- కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల గ్రామ పంచాయతీ పరిధిలో ఫార్మా కోసం జరుగుతున్న భూసేకరణలో రైతులది దాడి కాదని అది రైతు తిరుగుబాటు అని కడ్తాల్ మాజీ జెడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. రేవంత్ రెడ్డి అల్లుడి స్వప్రయోజనాల కోసం అక్రమంగా గిరిజనుల భూములు లాక్కొని రేవంత్ సర్కార్ గిరిజనుల పై కక్షపూరితంగా కేసులు పెట్టి వారిని చిత్రహింసలు పెడుతున్నారని మండిపడ్డారు. అల్లుడి స్వప్రయోజనాల కోసం అమాయకపు గిరిజనుల భూములను లాక్కొని అల్లుడికి కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. భూములు ఇవన్నీ రైతులపై పైశాచికంగా దాడులు చేపట్టడంతో పాటు అక్రమ కేసులు పెట్టి చిత్రహింసలకు గురి చేస్తున్నారని ఫైరయ్యారు. అక్రమ కేసులు పెట్టిన రైతులను వెంటనే విడుదల చేసి వారిపై పెట్టిన కేసులు కొట్టేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల కల్వకుర్తి నియోజకవర్గం నుండి దాదాపుగా 2000 మంది గిరిజనులతో కొడంగల్ చౌరస్తాలో రాస్తారోకో చేపడతామని డిమాండ్ చేశారు. భూములు కోల్పోతున్న గిరిజనులకు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కొడంగల్ గిరిజన ప్రజలు నిన్ను నమ్మి గద్దెనెక్కిస్తే ఇవాళ వాళ్లపై కక్షపూరితంగా భూములు లాక్కొని జెళ్ళపాలు చేస్తున్నారా అని మండిపడ్డారు. నిన్ను గద్దెనెక్కించిన ప్రజలే త్వరలో గద్దె దించే పరిస్థితి వస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్, లోకేష్ నాయక్, ఛత్రు నాయక్, కస్న నాయక్, మాజీ ఉపసర్పంచ్లు శారద పాండు, రమణ, మాజీ వార్డు సభ్యులు శ్రీను ,సోమల, భీమన్, అంజి నాయక్, జగన్, నాయకులు బిచ్య నాయక్,రాములు నాయక్, పాండు నాయక్,కోట్య నాయక్,రమేష్ నాయక్,రవి నాయక్,గణేష్ నాయక్,భీమ్లా,ధర్మ,రాజశేఖర్,రాజు,శ్రీను,శ్రీకాంత్,తిరుపతి,వినోద్,తదితరులు పాల్గొన్నారు.

# పశువైద్య శిబి రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**- మండల పశువైద్యులు డా నేతాజీ**

సంగా రెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిధి నవంబర్ 16 ( నిజం చెపుతాం )రైతులు ఉచిత పశువైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకొని మేలు జాతి పశు సంపద పెంచాలని మండల పశు వైద్యులు డా నేతాజీ అన్నారు. శనివారం నాడు జిల్లా పశు ఘణా భివృద్ధి పశు సంవర్ధఖ శాఖ ఆధ్వర్యంలో పంచగామ గ్రామం లో నిర్వహించిన పశువైద్య శిభిరం లో ఆయన పాల్గొని పశువులకు పరీక్షలు నిర్వహించి తగిన మందులు అందించారు. మరియు పశుపోషకులు తమ పశువుల పోషణ. దూడల పెంపకం. సకాలంలో ఎదకు రావడం. చుడి సమస్యలు పైన ద్రుష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కాసప్ప. గ్రామ పెద్దలు విట్టల్ రెడ్డి. గోపాల మిత్ర సూపర్ వైజర్ తుక్కా రెడ్డి గోపాల మిత్రలు నారాయణ. సంతోష్. నాగప్ప. ఓ ఏస్ నర్సయ్య. గ్రామ రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం నవంబర్ 16 (నిజం చెపుతాం న్యూస్) టి.ఎస్.పి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో విద్యా సంస్థల సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా జిల్లా అధికారుల పర్యవేక్షణ లోపంతో ప్రభుత్వం ఉచితంగా అందజేసే ఆహార నాణ్యత లోపంతో విద్యార్థులు తినేందుకు అనువుగా లేదన్న ఆరోపణలు, సమయపాల పాటించినటువంటి అధ్యాపకులు పనితీరు, దిక్కుతోచని స్థితిలో విద్యార్థులు ఇలాంటి ప్రస్తుత సంఘటనలను ఉద్దేశించి తెలంగాణ స్టూడెంట్ పరిషత్ ఆధ్వర్యంలో ఉమ్మడి నిజాంబాద్ జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ బాన్సువాడ %ఋుంతీబఱ్శ్రీఖుఋుం% ప్రభుత్వ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయంలో శనివారం రోజున మార్నింగ్ టిఫిన్ జీరా రైస్ రాగి జావా ను విద్యార్థులతో కలిసి భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ మీకు ఎటువంటి సమస్యలు ఉన్న అన్ని రకాలుగా విద్యార్థి సంఘం నాయకులుగా మేము మీ వెంటే ఉంటామని నాణ్యమైన విద్య నాణ్యమైన భోజనం లేకుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు అలాగే వచ్చే విద్యా సంవత్సరంకు గాను మంచి ప్రోగ్రెస్ తో పదవ తరగతి విద్యార్థులు మంచి విజయాన్ని సాధించాలని ఓ పత్రిక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు

# ప్రశ్నించే గొంతుకను శాసనమండలికి పంపండి

- ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు
- ఒక్కసారి ఆశీర్వదించండి ఆరు సంవత్సరాలు మీలో ఒకడిగా ఉంటా
- సేవే మార్గంగా మీ ముందుకు వస్తున్నా ఆశీర్వాదిచండి



వెల్గటూర్ నవంబర్ 16 (నిజం చెపుతాం )వెల్గటూర్ మండల కేంద్రంలో పట్టభద్రుల ఓటర్ అవగాహన సదస్సు కార్యక్రమం లో పాల్గొని వారికీ ఓటు ప్రాముఖ్యతను తెలిపి మద్దతు కోరి వారి సమస్యలను ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ నన్ను ఎమ్మెల్సీగా గెలిపిస్తే 317 జివో పై పోరాటం, కేంద్రీయ మోడల్ స్కూల్ పాఠశాల, మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాల జీతాలను సొసైటి ద్వారా కాకుండా ట్రెజరీ ద్వారా కృషి చేయాలనీ కోరారు .కొత్తగా ఉద్యోగంలో జాయినింగ్ వాళ్ళ పదవీకాలం సంవత్సరం కాకుండా ఐదు సంవత్సరాలకు ఒకసారి రెన్యువల్ చేసేవిధంగా చేయాలని కోరారు. జీతాలు ట్రెజరీ నుండి వచ్చేలా చూడాలని కోరారు.బీ.సీ వెల్ఫేర్ , మోడల్ స్కూల్ ఉద్యోగులను సొసైటీ ఉద్యోగుల కాకుండా గవర్నమెంట్ ఉద్యోగుల చూడాలని కోరారు.హెల్త్ కార్డ్స్, ఇన్సూరెన్స్ లో మాకు కూడా వర్తింప చేయాలని కోరారు. ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులకు నేను ఎమ్మెల్సీ ఎన్నికైన వెంటనే ప్రభుత్వంతో కొట్లాడి హెల్త్ కార్డు, బీమా సదుపాయం కల్పిస్తానని వారికి హామీ ఇచ్చారు, ఎందుకంటే ఈరోజు లేబర్ కు బీమా కలదు, రైతుకు భీమా కలదు, మనం ప్రభుత్వంలో ఒక భాగం కాబట్టి కచ్చితంగా మనకు భీమా అవసరం, కాబట్టి మీకు బీమా వచ్చేదాకా కొట్లాడుతా అవసరమైతే ధర్నాకు వెనకాడను మీరందరు నాకు మద్దతు తెలపాలని కోరారు. వారందరూ మా సమస్యల మీద కొట్లాడుతాను అని మాకు హామీ ఇచ్చారు కాబట్టి తప్పకుండా మద్దతు తెలుపుతామని ఎమ్మెల్సీ అభ్యర్థికి యాదగిరి శేఖర్ రావుకు సంపూర్ణ మద్దతు తెలిపారు.తర్వాత ప్రభుత్వ కేజీబీ స్కూల్లో గేస్ట్ ఫ్యాకల్టీ ఇచ్చినట్టుగా 12 నెలల శాలరీలు ఇవ్వాలని వారి యొక్క సమస్యలను పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా గెస్ట్ టీచర్లకు నేను ఎమ్మెల్సీగా ఎన్నికైన వెంటనే అవసరమైతే ట్యాంక్ బండ్ దగ్గర ధర్నాకు దిగుతా నాకు ధర్నాలు కొత్త కాదు నాకు తెలంగాణ ఉద్యమం నుంచి అలవాటే అని తెలిపారు, వారు ఇచ్చిన హామీకి గెస్ట్ ఉపాధ్యాయులు అందరూ ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో వెల్గటూర్, ఎండపెల్లి, మండలం లోని అక్షర పాఠశాల, తెలంగాణ మోడల్ పాఠశాల, విజ్ఞాన్ కిడ్స్ పాఠశాల, మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,శ్రీ చైతన్య మోడల్ స్కూల్,సాయి మణికంఠ మోడరన్ పాఠశాల,ప్రయివేట్ పాఠశాల యజమానులు ఉపాధ్యాయులు ఆశీరెడ్డి,అనంతరెడ్డి హరిత,నందయ్య కృష్ణప్రసాద్, దొరిశెట్టి మల్లేశం ,బిడారి సతీష్ ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# క్రిమి సంహార మందు తాగి వ్యక్తి మృతి



వెల్గటూర్ నవంబర్ 16(నిజం చెపుతాం ) వెల్గటూర్ మండలం స్థంభంపల్లి గ్రామానికి చెందిన జక్కుల మహేందర్ (35 ) వ్యవసాయం చేసుకుంటూ జీవించేవాడూ,అతనికి ఇంకా వివాహం కాలేదు,గత కొన్ని సంవత్సరాలుగా వివాహ ప్రయత్నాలు చేస్తున్న వివాహం కాలేదు. దీనితో మనస్తాపం చెందిన మహేందర్ తన చావుకు ఎవరు కారణం కాదు,వివాహం కాకపోవడం వలనే జీవితం పై విరక్తి తో చనిపోతున్నాను అని సూసైడ్ లెటర్ రాసి ఏదో గుర్తు తెలియని క్రిమి సంహార మందు త్రాగినాడు, గమనించిన కుటుంబసభ్యులు వెంటనే కరీంనగర్ ప్రభుత్వం హాస్పిటల్ తీసుకెళ్లగా మార్గమధ్యలో చనిపోయినడు.మృతుడి సోదరుడు జక్కుల రాజేందర్ పిర్యాదు మేరకు శవ పంచనామా నిర్వహించి దర్యాప్తు చేయడం జరిగింది.

# ఆర్థిక సహాయం...

జూబ్లీహిల్స్ నవంబర్ 16 (నిజం చెపుతాం న్యూస్) జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహమత్ నగర్ డివిజన్ నివాసి సయ్యద్ అజీముద్దీన్ గణనీయమైన ఆర్థిక ప్రోత్సాహాన్ని పొందారు రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి 60,000 వేల రూపాయల చెక్కును అందజేశారు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 60 వేల రూపాయల చెక్కును కార్పొరేటర్ కార్యాలయం లో కార్పొరేటర్ సీఎన్ రెడ్డి అందచేయడం జరిగింది కష్టాలు ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్న వ్యక్తులను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి అంకితమైందని అయిన అన్నారు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న రహమత్ నగర్ డివిజన్లోని పేద ప్రజలు బిల్లులతో తన కార్యాలయానికి చేరుకోవాలని ఆయన ప్రోత్సహించారు ముఖ్యమంత్రి సహాయ నిధి అవసరమైన వారికి సకాలంలో సహాయం అందించడంలో కీలకపాత్ర పోషిస్తుంది వైద్యపరమైన అత్యవసర పరిస్థితులు లేదా ఇతర సవాళ్ల కారణంగా ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న వ్యక్తులకు ఆశాజ్యోతిగా పనిచేస్తుంది ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ల నిర్మాణ పురోగతిని సమీక్షించిన కార్పొరేటర్ సీఎన్ రెడ్డి



జూబ్లీహిల్స్ నవంబర్ 16 (నిజం చెపుతాం న్యూస్) జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్లో జరుగుతున్న సిసి రోడ్డు పనులను కార్పొరేటర్ సిఎన్ రెడ్డి పరిశీలించారు నాణ్యతతో కూడిన నిర్మాణాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రమాణాల విషయంలో రాజీపడకుండా ప్రాజెక్టును పూర్తి చేయాలని కాంట్రాక్టర్కు సూచించారు ఈ తనిఖీలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు హాజరై సంఘం అభివృద్ధికి తమ నిబద్ధతను చాటుకున్నారు స్థానికంగా మౌలిక వసతులను పెంపొందించేందుకు నియోజకవర్గం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగానే ఈ కార్యక్రమం చేపట్టారు నాణ్యత కమ్యూనిటీ ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా స్థానిక నాయకులు రహ్మత్ నగర్ డివిజన్ నివాసితులకు మెరుగైన జీవన వాతావరణాన్ని సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# గ్రేవియార్డ్ పనులను పర్యవేక్షించిన అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్



అంబర్పేట్ : నవంబర్16( నిజం చెపుతాం )ఈ సందర్భంగా కార్పొరేటర్ సంబంధిత మైనార్టీ నాయకులతో కలిసి అంబర్పేట్ డివిజన్ అలీకేఫ్ లోని గ్రేవీ యార్డ్ పనులను పర్యవేక్షించి,గ్రేవీ యార్డ్ చుట్టూ కాంపౌండ్ వాల్ పనులు పూర్తి కావడంతో,వెంటనే మౌలిక సదుపాయాలు కల్పించాల్సిందిగా అధికారులకు తెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ జాఫర్, మహమ్మద్ అతిక్,షేక్ రఫీక్, యూసుఫ్ బాబా,జమీల్, అజార్,మహమ్మద్ పాషా, షంషు,తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ కార్డులో పేరు అప్‌డేట్ చేయడానికి ఎన్ని ఛాన్సులో తెలుసా?

మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ : 16 (నిజం చెపుతాం) మీకు తెలుసా? ఆధార్ కార్డుని కూడా ఎక్కువ సార్లు అప్డేట్ చేయడానికి వీల్లేదు. ఆధార్ అప్డేషన్ కి కొన్ని ప్రత్యేక నియమాలు ఉన్నాయి. లైఫ్ టైమ్ లో కొన్నిసార్లే ఆధార్ అప్డేట్ చేసుకోవచ్చు. అసలు ఆధార్ లో మార్పులు ఎన్నిసార్లు చేయవచ్చో ఇక్కడ వివరంగా తెలుసుకుందాం. ప్రతి మనిషికి ఆధార్ కార్డు ఎంత ముఖ్యమో ప్రత్యేకంగా చెప్పక్కరలేదు. ఇది ఎంతముఖ్యమైన డాక్యుమెంట్ అంటే ఏ చిన్న పని చేయాలన్నా ఆధార్ కంపల్సరీ అయిపోయింది. సిమ్ కార్డు, బ్యాంక్ అకౌంట్, ప్రభుత్వ పథకాలకు అప్లై చేసుకోవడానికి, పాస్ పోర్ట్ పొందడానికి ఇలా ఏ పని కావాలన్నా ఆధార్ కార్డు తప్పనిసరి అయిపోయింది. ఇన్ని ఉపయోగాలున్న ఈ ఆధార్ కార్డును యు ఐ డి ఏ ఐ జారీ చేస్తుంది. ఇంత ముఖ్యమైన ఆధార్ కార్డులో సమాచారం తప్పుంటే చాలా ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. ఆ తప్పులుంటే వెంటనే సరిచేసుకోవాలి.చాలామంది ఆధార్ కార్డుల్లో కామన్ గా కనిపించే తప్పులేంటంటే.. పుట్టిన తేదీ, పేరు, ఫోన్ నెంబర్, చిరునామా. ఇలాంటివి తప్పులుంటే అప్డేట్ చేయవచ్చు. మై ఆధార్ పోర్టల్ ద్వారా ఆన్ లైన్ లోనే ఆధార్ అప్డేట్ చేసుకోవచ్చు. ప్రస్తుతం ఉచితంగానే అప్డేట్ చేసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. మీ దగ్గరలోని మీ సేవా కేంద్రంలో ఆధార్ అప్డేట్ చేస్తారు. లేదా అన్ని బ్యాంకుల్లోనూ ఆధార్ అప్డేషన్ కి ప్రత్యేక కౌంటర్లు ఉంటాయి. ముఖ్యంగా ప్రభుత్వ బ్యాంకుల్లో వీటిని ఎప్పుడూ నిర్వహిస్తారు. ప్రైవేటు బ్యాంకుల్లో ప్రత్యేక సందర్భాల్లో వీటిని ఏర్పాటు చేస్తారు. ఆధార్ కార్డులో చాలా మార్పులు చేయవచ్చు. కానీ కొన్ని లిమిట్స్ ఉంటాయి. పేరు మార్చడానికి రెండు సార్లే అవకాశం ఇస్తారు. ఒకవేళ మీరు మూడో సారి కూడా పేరు మార్చుకోవాలనుకుంటే యు ఐ డి ఏ ఐ అనుమతి తీసుకోవాలి. పేరు ఎందుకు మారుస్తున్నారో దానికి సంబంధించిన ఆధారాలు చూపించాలి.అడ్రస్ మార్చుకోవడానికి ఎలాంటి పరిమితి లేదు. ఉద్యోగులకు ట్రాన్స్ఫర్స్ ఉంటాయి కనుక తరచూ చిరునామా



మార్చుకోవాల్సి ఉంటుంది. అందువల్ల ఎన్నిసార్లైనా మార్చుకోవడానికి యు ఐ డి ఏ ఐ అవకాశం కల్పించింది.

# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ నేతృత్వంలో ఆర్థిక సహాయం పంపిణీ



జూబ్లీహిల్స్ నవంబర్ 16 (నిజం చెపుతాం న్యూస్) జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసుఫ్గూడ షేక్పేట డివిజన్లకు చెందిన 29 మంది లబ్ధిదారులకు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు మాగంటి గోపీనాథ్ ఆర్థిక సహాయం పంపిణీ చేశారు శ్రీకృష్ణానగర్ లేబర్ అడ్డాలో ఈ కార్యక్రమం జరిగింది జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసుఫ్గూడ షేక్పేట డివిజన్లకు చెందిన 29 మంది వ్యక్తులు ముఖ్యమంత్రి సహాయ నిధి కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ పథకాల కింద ఆర్థిక సహాయం అందుకున్నారు పంపిణీ చేసిన చెక్కుల మొత్తం విలువ రూ. 19,02,204 సంఘం సంక్షేమానికి తోడ్పాటునందించాలనే స్థానిక నాయకుల నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రదర్శించింది మాగంటి గోపీనాథ్ అవసరమైన వారికి ఆర్థిక సహాయం అందించడం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తుంధి రాష్ట్రంలోని పేద ప్రజలకు బాలికలను ముస్లిం మైనారిటీ బాలికలను ఆదుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన షాదీ ముబారక్ కల్యాణలక్ష్మి పథకాలు అద్భుతమైన కార్యక్రమాలు ఈ పథకాలు ఒకేసారి ఆర్థిక సహాయాన్ని అందిస్తాయి ఆర్థికంగా వెనుకబడిన నేపథ్యాల నుండి వధువులకు వివాహ సంబంధిత ఖర్చులను కవర్ చేయడంలో వారికి సహాయం చేస్తుంది ఈ కార్యక్రమంలో యూసఫ్ గూడ డివిజన్ కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్ డివిజన్ ప్రెసిడెంట్ సంతోష్ ముదిరాజ్ షేక్ పేట్ డివిజన్ ప్రెసిడెంట్ ప్రదీప్ కుమార్ బస్వరాజు శరత్ బాబీ అజర్ గణేష్ కైసార్ జహాన్ గీత గౌడ్ అమ్మాజీ స్రవంతి అరుణ రమాదేవి రేణుక నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# గస్తీ పోలీసుల దోస్తుతో జోరుగా అక్రమ ఇసుక రవాణా



మాడ్గుల నవంబర్ 16 (నిజం చెపుతాం): మాడ్గుల మండలంలో ఇసుక వ్యాపారులకు రాత్రి వేళలో గస్తీ నిర్వహించే పోలీసులతో ఉన్న సంబంధాలతోనే అక్రమంగా జోరుగా ఇసుక రవాణా చేస్తున్నట్టు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. విశ్వాస నీయ సమాచారం మేరకు మాడ్గుల మండల కేంద్రంతో పాటు ఇర్విన్, పాత బ్రాహ్మణపల్లి, ఆర్కపల్లి,అన్నేబోయనపల్లి, అందుగుల వీటితోపాటు మండలంలోని ఇంకొన్ని గ్రామాలలో రాత్రి వేళలో అక్రమంగా సమీప గ్రామాలలోని వాగుల నుండి ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా ఇసుక రవాణా చేసి లక్షల రూపాయలు సంపాదిస్తున్నట్టు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.మండలంలో పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు పెట్రోలింగ్ వాహనాలు రాత్రి పగలు అనక గస్తీ నిర్వహిస్తున్నప్పటికీ అక్రమంగా ఇసుక తరలించే వాహనాలు కనిపించకపోవడంతో మండల ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.ఈ విషయంపై పోలీసు ఉన్నత అధికారులు చొరవ చూపి మండలంలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని మండల ప్రజలు పోలీసు ఉన్నత అధికారులను వేడుకుంటున్నారు.

# గంజాయి పై పోలీసుల ఉక్కు పాదం

రామగుండం నవంబర్ 16 (నిజం చెపుతాం) గోదావరిఖని వన్ టౌన్ పోలీసులు గంజాయి పై ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో.. ఉన్నతాధికారుల ఆదేశాలతో, శివారు ప్రాంతాలైన విఠల్ నగర్, తదితర కిరాణా షాపులు, ఇతర దుకాణాలపై సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో.. మెరుపు దాడులు చేశారు.పరిసర ప్రాంత కిరాణా షాపులు, చిరు దుకాణాల,గంజాయి అమ్మకం, సరఫరా నేరమని,ఇలాంటి వారి పట్ల జాగ్రత్తలు పాటించి పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ తనిఖీలు ఎస్సై రమేష్, శ్రీనివాస్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





# బకాయి దారుల నుండి పన్ను రాబట్టుటకు కఠిన చర్యలు

రామగుండం నవంబర్. 16 (నిజం చెపుతాం) రామగుండం నగరపాలక సంస్థఏళ్ల తరబడి ఆస్తి పన్ను చెల్లించని బకాయదారుల నుండి, వసూళ్లు రాబట్టుటకు రామగుండం నగర పాలక సంస్థ కఠిన చర్యలు తీసుకొనున్నది. ఇప్పటికే పెద్ద మొత్తం లో బకాయ పడిన వారి జాబితా రూపొందించి జిల్లా కలెక్టర్ కు సమర్పించడంతో ఆయన ఆదేశాల మేరకు,రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం రామగుండం మండల తహశీల్దార్ ఫారమ్ 1, 2,4 నోటీసులు జారీ చేశారు. దీంతో కొందరు స్పందించడంతో రూ 24,69,529.00 మేర మొండి బకాయలు వసూళ్లయ్యాయి.మరి కొంత మంది మొండి బకాయదారులపై చర్యలు చేపట్టడానికి జాబితా రూపొందించారు . అందులో.. నవంబర్ 2024 నాటికి, ప్రదానంగా పెద్ద మొత్తంలో బకాయపడిన వారి జాబితా :

1.శ్రీ నగర్ కాలనీ ఇ.నెం. 6-1-1/1/2, లోటస్ ఎమ్.బి.ఎ కాలేజ్ రూ. 15,26,561.00

2. మాతంగి కాలనీ ఇ.నెం. 22-8-115, నారా యణ,సురేందర్ రెడ్డి,రాంరెడ్డి, గురువరెడ్డి,రూ. 24,81,668.00

3. మాతంగి కాలనీ ఇ.నెం.22-8-117 వీరాంజనేయ ఇండస్ట్రీస్,రూ. 18,99,498.00

4. అల్లూరు ఇ.నెం. 11-2-62, ఫణి జూనియర్ కాలేజ్, రూ. 9,26,077.00

5. అల్లూరు ఇ.నెం. 11-3-1/ఏ ముక్క నర్సింహా మూర్తి, తండ్రి.రాజమల్లు,రూ. 26,26,729.00

6. 8 ఇంక్లైన్ కాలనీ, ఇ.నెం.11-7-518, ఐ. శివ రెడ్డి, రూ. 12,13,854.00

7. 8 ఇంక్లైన్ కాలనీ, ఇ.నెం. 11-7-621, కాసర్ల పాపయ్య, తండ్రి. రామస్వామి, రూ.2,71,730.00

జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) ఆదేశాల మేరకు,మొండి బకాయదారుల ఆస్తులను జప్తు చేసి,వేలం వేయడానికి రామగుండం మండల తహసీల్దార్ కార్యాలయం అధికారులు సన్నద్ధమవుతున్నారు.

# గ్రూప్- 3 రాత పరీక్ష కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్-2023 సెక్షన్ అమలు లో ఉంటుంది

రామగుండం నవంబర్ 16.( నిజం చెబుతాం) పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది బయోమెట్రిక్ సిస్టంతో పూర్తి పారదర్శకంగా పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది.పరీక్ష కేంద్రాల్లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు సెల్ ఫోన్ అనుమతి లేదు. ప్రతి సెంటర్ ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. 17-11-2024 (ఆదివారం), 18-11-2024 (సోమవారం) రెండు రోజులు గ్రూప్-%×××% రాత పరీక్ష గోదావరిఖని పట్టణంలో (4) కేంద్రాల వద్ద బి ఎన్ ఎస్ ఎస్ -163 సెక్షన్(144) విధించడం జరిగింది. తేది: 17-11-2024 ఉదయం,6.00 నుండి, 18-11-2024 రాత్రి 8:00 గం:వరకు అమల్లో వున్నది.పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్,ఇంటర్ నెట్ సెంటర్స్,చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు,మూసి వేయాలని,పరీక్ష సెంటర్స్ వద్ద నుండి,500 మీటర్ల వరకు, ప్రజలు గుమిగూడ వద్దు,అన్ని పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.అభ్యర్థులకు సూచన... పరీక్షా సమయానికే 2 గంట ముందే కేంద్రానికి చేరుకోవాలని, మానసికంగా ఎటువంటి ఆందోళన చెందకుండా, ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించనినది.గ్రూప్-%×××% పరీక్ష రాసే అభ్యర్థులకు సూచనలు:పరీక్ష వేళలు: ఉదయం 10:00 నుండి 12:30 గంటల వరకు మరియు మద్యాహ్నం 3:00 గంటల నుండి 5:30 గంటల వరకు నిర్వహించబడుతుంది. అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి 8:00 గంల వరకు చేరుకోవాలి. ఉదయం 09:30 గంటలకు మరియు మధ్యాహ్నము 2:30 గంటలకు పరీక్షా కేంద్రం గేట్లు మూసి వేయబడుతాయి.ఒక్క నిమిషం ఆలస్యమైనా విద్యార్థులను అనుమతించరు. పరీక్షా కేంద్రంలోకి బ్యాగులు,సెల్ ఫోన్లు, స్మార్ట్ ఫోన్లు,వాచ్లు, క్యాలిక్యులేటర్ తదితర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించరు. అభ్యర్థులు తమ వెంట పరీక్ష హాల్ టికెట్,పెన్ మాత్రమే తీసుకురావాలి.పరీక్ష కేంద్రంలో మొబైల్ ఫోన్స్, ల్యాప్ టాప్ లు,బాగ్స్ పెట్టుకోవడానికి ఎటువంటి క్లాక్ రూమ్ సదుపాయాలు ఉండవు.అభ్యర్థులు తమ హాల్ టికెట్ లో ఉన్న అన్ని సూచనలు తప్పకుండా చదువుకొని పాటించాలి. హాల్ టికెట్ తో పాటు,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు కార్డు వెంబడి ఉంచుకోవాలి,పరీక్షకు బయోమెట్రిక్ అటెండెన్స్ (ఆధార్ వేలి ముద్రలు) తప్పనిసరి.ప్రాథమిక పరీక్షకు బయోమెట్రిక్ వేలిముద్రల హాజరు నమోదు చేస్తారు. కాబట్టి మెహిందీ, టాటూలూ వేసుకొని పెట్టుకోవద్దు. విద్యార్థులకు పరిశుద్ధమైన నీరు, హాలుకు దగ్గరలో అందుబాటులో ఉంచబడును. పరీక్ష వేళలు ముగిసేవరకు అభ్యర్థులు పరీక్ష హాల్ లోనే ఉండవలెను. అభ్యర్థులు తమ రూమ్ నెంబర్, కేటాయించిన సీటు వద్దకు చేరుకొని, ప్రశ్నాపత్ర కోడ్ ను పరిశీలించుకోవాలి. అందరు అభ్యర్థులను ఒకేసారి బయటికి పంపిస్తారు.అభ్యర్థులు ఎగ్జామ్ విధి నిర్వాహణలో ఉన్నవారు తప్ప ఎవరినీ పరీక్ష మెయిన్ గేట్ దాటి లోపలికి అనుమతించబడరు.అభ్యర్థులందరికీ బయోమెట్రిక్ అటెండెన్స్ తీసుకోవడం జరుగుతుంది. అభ్యర్థులందరినీ స్క్రీన్ చేసి క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్ష కేంద్రంలోకి పంపించడం జరుగుతుంది. పరీక్ష సెంటర్ దగ్గర చుట్టుపక్కల పోలీసు వారు సూచించిన పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు పార్కు చేసుకోవాలి.

**పరీక్ష కేంద్రాల వివరాలు:**

**1 ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలికలు) శారద నగర్.**

**2 ప్రభుత్వ డిగ్రీ కళాశాల.**

**3 చైతన్య డిగ్రీ కళాశాల మార్కండేయ కాలనీ.**

**4.ప్రభుత్వ ఉన్నత పాఠశాల(జడ్ పీ హెచ్ ఎస్) (బాలికలు) అశోక్ నగర్.**

**ఇంద్రసేనారెడ్డి**

**ఇన్స్పెక్టర్ గోదావరిఖని-వన్ టౌన్.**

# జనగామ తొమ్మిదవ డివిజన్లో వడ్లు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన రామగుండం ఎమ్మెల్యే

రామగుండం నవంబర్ 16. (నిజం చెపుతాం) జనగామ 9వ డివిజన్ లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి,ఎమ్మెల్యే మాట్లాడుతూ... ధాన్యంలో ఎలాంటి కటింగ్ లేకుండా కేంద్రాల ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు.సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లిస్తామని రైతులు భరోసాగా ఉండాలని తెలిపారు.దళారుల చేతిలో మోసపోవద్దని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, వాటిని రైతుకు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొందరు ప్రతిపక్ష పార్టీల నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని,ప్రతి గింజ సన్న వడ్లకు బోనస్ రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని హామీ ఇచ్చారు.నిబంధనలు మేరకు ధాన్యంలో తేమ శాతం ఉండేలా రైతులు ధాన్యాన్ని ఆరబోయాలని సూచించారు.తడిసిన, మొలకెత్తిన ధాన్యం ఉంటే వేరువేరుగా ఉంచాలని మిలర్లతో మాట్లాడి సపరేటుగా మద్దతు ధరకు కొనుగోలు చేయించే భాధ్యత నాదేనని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.రానున్న యాసంగి సాగుకు అనురాధ కార్తెలో నార్లు పోయాలని,తద్వారా అనుకూల వాతావరణంలో పంట చేతికి వస్తుందని అన్నారు.యాసంగిలో తెగుళ్లను తట్టుకునే వరి రకాలను సాగు చేసుకోవాలని రైతులకు వివరించారు. 1010, 64,118 రకాల యాసంగికి అనుకూలమన్నారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, ప్రజా పాలనలో రైతులకు మేలు చేయడమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమాల్లో అధికారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్ర,సూపర్వైసర్స్, ఆరోగ్య కార్యకర్తలతో సమీక్ష నిర్వహించిన జిల్లా వైద్యాధికారి గోపాల రావు

ఏటూరునాగారం(ములుగు) నవంబర్16 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యురో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లో పనిచేస్తున్న సూపర్వైజర్స్ మరియు ఆరోగ్య కార్యకర్తలకు(మగ) జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి .డాక్టర్ గోపాలరావు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు . ఈ సమావేశంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ .పవన్ కుమార్ డాక్టర్. శ్రీకాంత్ డాక్టర్. రణధీర్ పాల్గొన్నారు సమీక్ష సమావేశాన్ని ఉద్దేశించి డాక్టర్. గోపాలరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సహాయము అందడంలో పర్యవేక్షకుల పాత్ర అతి ముఖ్యమైనదని తెలిపారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యసాధనలో పర్యవేక్షకులు సరైన పనితీరును అవలంబించకపోతే శాకాపురమైన చర్యలు ఉంటాయని తెలిపారు. లక్ష్య సాధన మరియు కాల పరిమితిని దృష్టిలో ఉంచుకొని నిర్దిష్టమైన సూక్ష్మ ప్రణాళికలను తయారు చేసుకొని వాటికి అనుగుణంగా క్రింది స్థాయి ఉద్యోగులను సమన్వయపరచుకొని, లక్ష్యాన్ని సాధించాలని తెలిపారు. జాతీయ వ్యాధినిరోధక టీకాల కార్యక్రమంలో ప్రతి వారంలో బుధ ,శని వారాలలో జరుగు టకా కార్యక్రమము లో లబ్ధిదారులైన పిల్లలను ముందస్తుగానే టీకాల సమయాన్ని తేదీని తెలియపరచి, టీకా లబ్ధిదారులైన పిల్లలు వచ్చేటట్లు ఆశా కార్యకర్తలకు మరియు ఆరోగ్య కార్యకర్తలను అవగాహన కల్పించాలని తెలిపారు. మాతో శిశు సంక్షేమ మరియు పోషణ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీల నమోదు మరియు ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు ఎక్కువగా అయ్యేటట్లు చూసే బాధ్యత



పర్యవేక్షకులదే అని తెలిపారు. అదేవిధంగా అసంక్రమిక వ్యాధుల నియంత్రణ కార్యక్రమము మూడవ ఫేస్ వచ్చే ఫిబ్రవరి మాసం వరకు పూర్తి చేయాలని తెలిపారు వర్షాకాలము పూర్తి అయినప్పటికిని మలేరియా డెంగ్యూ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఆరోగ్య కార్యకర్తలను మరియు ఆశా కార్యకర్తలను ఉంచే బాధ్యత పర్యవేక్షకులదే అని తెలిపారు. టీబి కేసుల నమోదు మరియు స్క్రీనింగ్ లను పెంచేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లో ముందస్తు సూక్ష్మ ప్రణాళికలను తయారు చేసుకుని టీబి రోగుల గుర్తించి వారికి మందుల పంపిణీ చేసి



వ్యాధి వ్యాప్తిని అరికట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మాస్ మీడియా ఆఫీసర్ సంపత్ ఏ ఎం ఓ దుర్గారావు డిపి హెచ్ఎంట్ శకుంతల డిపిఎం సాంబయ్య సంజీవరావు సత్యనారాయణ సబ్ యూనిట్ ఆఫీసర్స్ వెంకట్ రెడ్డి భూపాల్ రెడ్డి సాంబయ్య నాగేశ్వరరావు, డిస్టిక్ మెడిసిన్ స్టోర్ ఇంచార్జ్ వినోదర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ పబ్లిక్ హెల్త్ నర్స్ లు, మల్టీపర్పస్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్లు, పర్యవేక్షకులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# టీ.జీ.పీ.ఎస్సీ గ్రూప్ 3 పరీక్ష నిర్వహణకు అంతా సిద్ధం

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) నవంబర్16 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-3 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో 9 సెంటర్లను ఏర్పాటు చేయగా మొత్తము 2173 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్నారన, 750 మంది బపురుషులు, 1422 మహిళలు మరియు ఒక్కరు ట్రాన్స్ జెండర్ అభ్యర్థి కూడా పరీక్షకు హాజరవుతున్నారు. పరీక్షలు పగడ్బందీ నిర్వహణకు నోడల్ ఆఫీసర్, రీజినల్ కోఆర్డినేటర్, పోలీస్ నోడల్ ఆఫీసర్ ఇద్దరు రూట్ ఆఫీసర్స్, ఆరుగురు జాయింట్ రూట్ ఆఫీసర్లు, ముగ్గురు ఫ్లయింగ్ స్క్వాడ్స్, చీఫ్ సూపర్డెంట్లు, అబ్జర్వర్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, ఇన్విజిలేటర్లు, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లు, ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లు, ప్రెస్కింగ్ స్టాఫ్, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడమైనది . దీనితోపాటు జిల్లా కలెక్టరేట్లో మానిటరింగ్ సెల్లును ఏర్పాటు చేయడమైనది. పరీక్ష రాసే అభ్యర్థులు ఇటీవలి పాస్ పోర్ట్ సైజు ఫోటో అంటించిన హాల్ టికెట్, బ్లూ లేదా బ్లాక్ పెన్ను, ఐడెంటిఫికేషన్ ప్రూఫ్ తీసుకొని రావలసి ఉంటుంది. ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులు అనగా మొబైల్ ఫోన్స్, బ్లూటూత్, క్యాలిక్యులేటర్, గడియారలు ఆభరణాలు, షూస్, టోపీ మొదలగునవి తీసుకుని రావద్దని సూచించారు. మూడు పేపర్లు గల ఈ పరీక్ష 17వ తేదీ ఉదయము 10.00 నుండి 12.30 వరకు మొదటి పేపర్ మరియు మధ్యాహ్నము 3.00 నుండి 5.30 మధ్యాహ్నం రెండవ పేపర్ ఉంటుంది. 18వ తేదీ ఉదయము 10.00 నుండి 12.30 మధ్యాహ్నం మోడల్ పేపర్ ఉంటుంది. అభ్యర్థులు ఉదయం పేపర్ కు 8.30 నుండి 9.30 మధ్యన మరియు మధ్యాహ్నం పేపర్1.30 నుండి 2.30 మధ్యన పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడును. ఎట్టి పరిస్థితుల్లో ఉదయము 9.30 తర్వాత మధ్యాహ్నము 2.30 తర్వాత పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడదు. అభ్యర్థులు దీనిని గమనించి ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో విధులు నిర్వహించనున్న సిబ్బంది ముందుగానే అన్ని కేంద్రాలను తనిఖీ చేసి ఏర్పాట్లను పరిశీలించాలని సూచించారు. అంతే కాకుండా, పరీక్షా కేంద్రాలలో తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు ఉండేలా చూడాలని అన్నారు. పరిక్ష సమయం నకు హాజరగుటకు ప్రత్యేకంగా హనుమకొండ నుండి 4, ఏటూరు నాగారం నుండి 4 బస్సులు అదనంగా నడపాలి ఆర్టీసీ అధికారులను



సూచించారు. అదేవిధంగా పోలీస్ శాఖ పూర్తిగా బందో బస్తును నిర్వహించాలని ఆదేశించారు. ప్రతిపరీక్ష కేంద్రం వద్ద ప్రాథమిక చికిత్స కేంద్రానికి ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్ష కేంద్రంలో 144 సెక్షన్ విధిస్తూ మూడు కిలోమీటర్ల పరిధిలో అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని సూచించారు.

# పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

ఏటూరునాగారం( వెంకటాపూర్) నవంబర్16 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: వెంకటాపూర్ మండలంలోని ఇంచన్ చెరువుపల్లి గ్రామంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరమును పశుగణాభివృద్ధి సంస్థ ఉమ్మడి జిల్లా ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ శిబిరంలో ములుగు జిల్లా పశు వైద్య మరియు పశ్చిమర్థక శాఖ అధికారి డాక్టర్. కె. కొమరయ్య గారు పాల్గొని రైతులకు లింగ నిర్ధారిత వీర్యముతో కృత్రిమ గర్భధారణ చేయడం వలన కలుగు లాభాలను మరియు గర్భధారణ రేటు పెంచడానికి సూచనలనుతెలియజేసినారు. ఈ పథకంలో ఒక లింగ నిర్ధారిత వీర్య నాళిక ధర రూపాయలు 675/- రైతు వాటాగా రూపాయలు 250/- మరియు ప్రభుత్వం రూపాయలు 425/- సబ్సిడీగా ఇవ్వడం జరుగుతుంది. ఒకే పశువుకు వరుసగా రెండు ఎదలలో లింగ నిర్ధారిత వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేసినప్పటికీ చూలు కట్టకపోతే రైతు 2 రెండుసార్లు చెల్లించిన వాటా ధనం రూపాయలు 500/- తిరిగి రైతు ఎకౌంటు కు తెలంగాణ పశు గణాభివృద్ధి సంస్థ జమ చేస్తుంది. మొదటి కృత్రిమ గర్భధారణ విఫలమై, రెండవ కృత్రిమ గర్భధారణ ద్వారా మగ దూడ జన్మిస్తే రూపాయలు 250/- తిరిగి రైతుకు జమ చేయబడును. ఈ పథకంలో నల్ల జాతి పశువులకు ముర్రా జాతి వీర్యము మరియు తెల్లజాతి పశు వులకు సాహివాల్, గిర్, హెచ్. ఎఫ్, జెర్సీ సంకరజాతుల వీర్యము అందుబాటులో ఉంటుంది. కావున రైతులు ఈ పథకమును సద్వినియోగం చేసుకొని పాల దిగుబడి పెంచి ఆర్థికంగా నిలదొక్కుకోవాలని కోరుచున్నాము మరియు మేలు జాతి ఆడదూడల సంఖ్యను పెంచుకొని పశు పోషణను మరింత లాభసాటిగా తీర్చిదిద్దుకోవాలని సూచించడం జరిగినది. ఈ శిబిరంలో 75 దూడలకు నట్టల నివారణ మందులు, 124 పశువులకు గర్భస్థ వ్యాధి నివారణ మందులు ఉచితముగా పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ ఐలుమల్లు, గోపాలమిత్రులు



శ్రీనివాస్, సత్తి రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మరియు ఇంచన్ చెరువుపల్లి గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్లు

ఏటూరునాగారం(ములుగు) నవంబర్16 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: హనుమకొండ ఈ నెల 19వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటన నేపథ్యంలో అందుకు సంబంధించిన ఏర్పాట్లను హనుమకొండ, వరంగల్, ములుగు, జనగామ, జయశంకర్ భూపాల్ పల్లి జిల్లాల కలెక్టర్లు ప్రావిణ్య, డాక్టర్ సత్య శారదా, దివాకరా టి.ఎస్., రిజ్వాన్ బాషా షేక్, రాహుల్ శర్మ, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే శనివారం పరిశీలించారు.సీఎం పర్యటన రూట్ మ్యాప్ ను పరిశీలించారు. పర్యటన కు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. సీఎం రాక మొదలుకుని అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, అభివృద్ధి పనుల సమీక్ష, తిరిగి హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ బయలుదేరే వరకూ షెడ్యూల్ ప్రకారం పర్యటన సాగేలా ఏర్పాట్లను గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బీ ఈఈ సురేష్ బాబు, కుడా, మున్సిపల్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## గ్రూప్-3 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు

### - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 16 (నిజం చెపుతాం)జిల్లా వ్యాప్తంగా 31 పరీక్షా కేంద్రాల్లో హాజరు కానున్న 8312 మంది అభ్యర్థులు,వనపర్తి టౌన్ లో -20 పరీక్ష కేంద్రాలు వనపర్తి రూరల్ లో-04 పరీక్ష కేంద్రాలు కొత్తకోటలో -06 పరీక్ష కేంద్రాలు గోపాల్ పేట్ -01 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు,ఈ నెల 17 మరియు 18 తారీఖులలో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టి జి పి ఎస్ సి) ఆధ్వర్యంలో జరుగనున్న గ్రూప్-3 కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలియజేశారు.వనపర్తి జిల్లాలో మొత్తం 31 కేంద్రాల వద్ద సుమారుగా 200 మంది పోలీసు అధికారులు మరియు సిబ్బందితో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు.ఈ నెల 17వ తారీఖున ఉదయం 10 గంటల నుండి 12.30 గంటల వరకు మరియు మధ్యాహ్నం 3 గంటల నుండి 5.30 గంటలకు పరీక్ష జరగనుంది.మరలా సోమవారం 18వ తారీఖున ఉదయం 10 గంటల నుండి 12.30 గంటల వరకు పరీక్షా సమయాన్ని నిర్ణయించారు.జిల్లా వ్యాప్తంగా 8312 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు అభ్యర్థులకు పలు సూచనలు చేశారు.పరీక్ష రాయడానికి పరీక్షా కేంద్రానికి వచ్చే అభ్యర్థులు ఉదయం 9.30 గంటలు లోపు,మధ్యాహ్నం అయితే 14.30 గంటల లోపు హాజరుకావాలి. తెలుపబడిన సమయాలకు పరీక్షా కేంద్రాల మెయిన్ గేట్లను మూసివేయడం జరుగుతుంది.అభ్యర్థులు ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రంలోకి తీసుకుని రాకూడదు అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ పోలీస్ శాఖ పనిచేస్తుందని తెలిపారుమంటను ప్రేరేపించే వస్తువులను గాని,ఇంకు బాటిల్స్ మరియు అనుమతి లేని యే ఇతర వస్తువులను తమ వెంట తీసుకురాకూడదు.మాల్ ప్రాక్టీస్ నకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారి నియమ నిబంధనల ప్రకారం అభ్యర్థులు నడుచుకోవాలని విజ్ఞప్తి చేశారు.గ్రూప్-3 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఎటువంటి అపోహలకు,ఆందోళనకు గురికాకుండా పరీక్షకు హాజరుకావాలని కోరారు.

## ఆటల పోటీలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

### - గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.



శేరిలింగంపల్లి, నవంబర్ 16 ( నిజం చెపుతాం ) : - 38వ తెలంగాణ ఇంటర్ డిస్ట్రిక్ట్ సబ్ జూనియర్ క్యోరుజి %ు% 13వ పూమ్సే తైక్వాండో ఛాంపియన్‌షిప్ 2024 పోటీలను ప్రారంభించిన తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కె శివ సేన రెడ్డి ,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గచ్చిబౌలి జీఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు సతీష్ గౌడ్, మరియు ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ రోజు 16 నుండి రేపు 17వ తేదీ వరకు నిర్వహించనున్న 38వ తెలంగాణ ఇంటర్ డిస్ట్రిక్ట్ సబ్ జూనియర్ క్యోరుజి %ు% 13వ పూమ్సే తైక్వాండో ఛాంపియన్‌షిప్ 2024 కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించిన తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కె శివ సేన రెడ్డి , గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తైక్వాండో, కరాటే, కుంపు,లాంటి క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు పిల్లల్లో మానసిక స్థైర్యాన్ని, అలాగే స్వీయ రక్షణ సామర్థ్యాన్ని పెంచుతాయని అన్నారు.ముఖ్యంగా ఆడ పిల్లల తలిదండ్రులు ఇలాంటి క్రీడలు నేర్చుకునేలా ప్రోత్సహించాలని అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలన్నారు.పాల్గొన్న క్రీడాకారులను ప్రోత్సహిస్తూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు సతీష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్వాన్ సర్కిల్ లో సర్వే 20 శాతం పూర్తి...



### - ఈ నెలఖరుకు సర్వే 100 శాతం పూర్తి చేస్తాం...

### - ప్రజల అవసరాలను ప్రభుత్వం గుర్తించటానికి సర్వే దిక్సూచి లా పని చేస్తుంది...

### - ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: డిప్యూటీ కమీషనర్ శశిరేఖ...

గండిపేట్, నవంబర్ 16 (నిజం చెపుతాం): ప్రజల అవసరాలను గుర్తించటానికి ప్రభుత్వానికి సర్వే దిక్సూచి లా పని చేస్తుందని, ప్రజలు సహకరించి సద్వినియోగం చేసుకోవాలని కార్వాన్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ శశిరేఖ కోరారు. ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల గణన కు కార్వాన్ సర్కిల్ లో సాఫీగా జరుగుతుందని అన్నారు. సర్వే లో బాగంగా ఆమె శుక్రవారం లంగర్ హౌస్ హరిదాసు పుర లో సర్వే జరుగుతున్న తీరును టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ ప్రకాష్ తో కలిసి పరిశీలించారు.ఈ సంధర్భంగా మాట్లాడుతూ కార్వాన్ సర్కిల్ లో మొత్తం 91023 హౌసెస్ వుండగా, 642 బ్లాక్ లుగా విభజించి, ఒక్కో బ్లాక్ కు ఒక్కో ఎన్యుమరేటర్ ద్వారా మొత్తం 150 ఇళ్ళను సర్వే చేసేలా ప్లానింగ్ చేశామని తెలిపారు. పది మంది ఎన్యూమరేటర్ లకు ఒక సూపర్ వైజర్ చొప్పున నియమించి పకడ్బంధీగా నిర్వహిస్తున్నామని అన్నారు. వీళ్ళందరిపైన వార్డుకో ఇన్ చార్జి గా అధికారుల ను నియమించి ఎప్పటికప్పుడు కో ఆర్డినేషన్ చేస్తున్నామని తెలిపారు. ఎక్కడ ఏ సమస్య తలెత్తిన ఇన్ చార్జి లు ఫీల్డ్ లో తిరుగుతూ ఎన్యూమరేటర్ లకు సూపర్ వైజర్ లకు సూచనలు చేస్తూ కుల గణన సక్రమంగా జరిగేలా చూస్తున్నామని తెలిపారు. ఇప్పటికే సర్కిల్ లో పూర్తి స్థాయిలో ఇంటింటికి స్టిక్కరింగ్ వేయటం పూర్తైందని, 20 శాతం కుటుంబాల వివరాలు సేకరించటం జరిగిందని, ఈ నెల చివరి నాటికి 100 శాతం సర్వేని విజయవంతంగా పూర్తి చేస్తామన్నారు.

## ఫుట్ పాత్ లను ఆక్రమించిన వ్యాపారులను తొలగించిన ట్రాఫిక్ పోలీసులు...





గండిపేట్, నవంబర్ 16 (నిజం చెపుతాం): ఫుట్ పాతులను అక్రమంగా ఆక్రమించుకొని వ్యాపారులు కొనసాగిస్తున్న వ్యాపారులపై ట్రాఫిక్ పోలీసులు, అక్రమ నిర్మాణాలను తొలగించారు. రేతిబౌలి చౌరస్తా నుంచి గుడిమల్కాపూర్ వైపు వెళ్లే రహదారిలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన చిరు వ్యాపారులు ఫుట్పాతులను ఆక్రమించుకొని వ్యాపారాలు దర్జాగా కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ట్రాఫిక్ కు నిత్యం అంతరాయం ఏర్పడుతుంది. దీంతో శనివారం సాయంత్రం లంగర్ హౌస్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అంజయ్య ఆధ్వర్యంలో ఫుట్ పాతులను ఆక్రమించుకొని రోడ్డుపై వ్యాపారం చేస్తున్న అక్రమ నిర్మాణాలను తొలగించారు. అంతేకాకుండా మళ్లీ ఫుట్పాతులను ఆక్రమించుకొని నిర్మాణాలు చేపడితే వారిపై అవసరమనుకుంటే కేసులు నమోదు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ అక్రమ నిర్మాణాలు చేపట్టి వ్యాపారం కొనసాగిస్తుండడంతో ఆ ప్రాంతంలో నిత్యం ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడుతుందని, ఈ ఫుట్పాతులను అక్రమంగా ఆక్రమించుకొని వ్యాపారాలు కొనసాగించడంతో పాదాచార్యులు నడవలేని పరిస్థితి నెలకొందని దీంతో వారు నడిరోడ్డు పై నడుస్తున్నారని తెలిపారు. అప్పుడప్పుడు ప్రమాదాలు కూడా సంభవిస్తున్నాయని ఈ సంఘటనలో పాదాచారులకు తీవ్ర గాయాల పాలైన సంఘటనలు ఈ ప్రాంతంలో చేటు చేసుకుంటున్నయని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఫుట్ పాతులను ఆక్రమించి వ్యాపారం కొనసాగిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ అంజయ్య హెచ్చరించారు.

## రంగారెడ్డి జిల్లా బిసి యువత అధ్యక్షునిగా ఏవీఎం శ్రీధర్ వర్మ ముదిరాజ్

### - శ్రీధర్ వర్మను అధ్యక్షునిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు మెట్టు కాడి శ్రీనివాస్



షాద్ నగర్ నిజం చెపుతాం నవంబర్ 16 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం మన ప్రాథమిక హక్కులు మనకు దక్కి 2కోట్ల మంది బీసీలు గల ఈ రాష్ట్రంలో మనం రాజ్యాధికారం సంపాదించినప్పుడే సంపూర్ణంగా న్యాయం జరుగుతుందని జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన షాద్నగర్ పట్టణవాసి ఏబీఎన్ శ్రీధర్ వర్మ ముదిరాజ్ అన్నారు. షాద్నగర్ పట్టణంలో ఈరోజు తెలంగాణ మహాసభ ఆధ్వర్యంలో తెలంగాణ బీసీల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మెట్టు కాడి శ్రీనివాస్ పాల్గొన్నారు. మెట్టుకాడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈరోజు రంగారెడ్డి జిల్లా యువత కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కమిటీలో రంగారెడ్డి జిల్లా బీసీ యువత అధ్యక్షునిగా ఏబీఎన్ శ్రీధర్ వర్మ ముదిరాజులు ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగామంగ అశోక్, కార్యదర్శిగా శంషాబాద్ మహేష్ గౌడ్లను ఎన్నుకున్నారు. అలాగే ఈ కార్యక్రమంలో వివిధ పదవులలో వివిధ వ్యక్తులను ఎన్నుకొని, సోషల్ మీడియా రాష్ట్ర ఇన్చార్జిని కూడా నియమించారు.

## ఇల్లందు బస్సు డిపోలో కొత్త బస్సులపై ఎమ్మెల్యే దృష్టి పెట్టాలి



ఇల్లందు నవంబర్ 16 (నిజం న్యూస్)బస్సు మార్గం తప్పా రైలు మార్గం లేదు బస్సులు సరిపోక ప్రయాణికుల అవస్థలు కార్తీక పౌర్ణమి నాడు బస్సు లేక ప్రయాణికుల అవస్థలు ఇది ఒక్కరోజే కాదు ప్రతిరోజు ఇదే పరిస్థితి ఏదో తూతూ మంత్రంగా కాలం చెల్లిన బస్సులతో నడిపిస్తున్న వైనం ఇల్లందు బస్సు డిపో ఏర్పడి ఏడాది దాటినా అవే డొక్కు బస్సులు కొత్తగూడెం ఖమ్మం నుండి కేటాయించిన ఆ బస్సులు అటే తిరుగుతున్నాయి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో రద్దీ మరీ పెరిగింది దీంతో ప్రయాణికులు ఉద్యోగులు వివిధ వర్గాల వారి అవస్థలు వర్ణనాతీతం డిపో ఓపెనింగ్ సందర్భంగా ఇల్లందుకు 20 కొత్త బస్సులు అలాట్మెంట్ అని అధికారులు పర్యటనల సందర్భంగా చెప్పారు అవి ఇంత మటుకు అడ్రస్ కూడా లేవు మిగతా డిపోలలో కొత్త కొత్త బస్సులతో నడిపిస్తున్నారు మరి ఇల్లందుకు ఎందుకంత సవతి ప్రేమ చూపుతున్నారో అర్థం కావడం లేదని ప్రయాణికులంటున్నారు ఎటు వెళ్లాలన్నా బస్సు మార్గం తప్ప రైలు మార్గం లేదు డిపో అధికారులు మాత్రం మాకెందుకులే అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు ఖమ్మం కొత్తగూడెం బస్టాండ్లలో ఇల్లందు ప్రయాణికులు కిక్కిరిసి ఉంటున్నారు ఇక మిగతా స్టేజీలలో బస్సులు ఆపకుండానే వెళ్లిపోతున్నాయిఖమ్మంలో ఈ పరిస్థితి దారుణంగా ఉంది సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి పది గంటల వరకు బస్సులు లేక వచ్చిన ఒకటి రెండు బస్సులు వచ్చిన అవి ఫుల్ ప్యాక్ కావడంతో వివిధ స్టేజిలో ఉన్న ప్రయాణికులు బస్సు ఎక్కలేకపోతున్నారు దీంతో కొన్ని ఆ స్టేజిలో బస్సులు ఆపకుండానే రయ్యమని పరిగెత్తుతున్నాయి సాయంత్రం వేళల్లో మణుగూరు భద్రాచలం కొత్తగూడెం బస్సులు కొన్నింటిని ఇల్లందు మీదుగా మళ్లిస్తే సమస్య కొంత తీరుతుంది ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పట్టణ పరిసర ప్రాంత వాసులందరికి వారికి ఇబ్బందులకు గురి కాకుండా కొత్త బస్సులపై దృష్టి పెట్టాలని రోడ్డు రవాణా శాఖ మంత్రి ఆర్టీసీ చైర్మన్ ఇల్లందు డిపోకు కొత్త బస్సులు ఏర్పాటు చేయాలని పట్టణవాసులు కోరుతున్నారు

## కుల గణనకు టీఆర్ఎస్ ఎమ్మెల్యే కవిత మద్దతు



జూబ్లీహిల్స్ నవంబర్ 16 (నిజం చెపుతాం న్యూస్) తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) కల్వకుంట్ల కవిత హైదరాబాద్ లోని బంజారాహిల్స్ లోని తన నివాసాన్ని సందర్శించిన ఎన్యుమరేషన్ అధికారులకు సహకరించి తారాగణం జనాభా గణనకు తన నిబద్ధతను ప్రదర్శించారు ప్రస్తుతం జరుగుతున్న తారాగణం గణన కోసం అధికారులు అక్కడికి చేరుకున్నారు కవిత తన మద్దతును అందించడం ద్వారా ఇతరులకు ఆదర్శప్రాయమైన ఉదాహరణగా నిలిచింది ఆమె సహకారం జనాభా గణనలో పాల్గొనడం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది ఇది జనాభా యొక్క తారాగణం కూర్పుపై ముఖ్యమైన డేటాను సేకరించడం లక్ష్యంగా పెట్టుకుంది ఈ సంజ్ఞ సామాజిక సంక్షేమం ఆమె నియోజకవర్గ అభివృద్ధి పట్ల కవితకు ఉన్న అంకితభావాన్ని జనాభా గణన విజయవంతానికి సహకరించడానికి ఆమె సుముఖత చూపడం వల్ల ఇతరులకు కూడా అదే విధంగా స్ఫూర్తినిస్తుంది.

## తమ పద్మశాలి సంఘం రిజిస్ట్రేషన్ తో గోచికొండ మంత్రిని ఆహ్వానించడం

## అక్రమం తీరును ఖండించిన ఇల్లందు పట్టణ పద్మశాలి సంఘం

ఇల్లందు నవంబర్ 16( నిజం న్యూస్)గత కొంతకాలం క్రితం ఇల్లందు పట్టణ పద్మశాలి సంఘం నుండి వేరుపడిన కొందరు ఇల్లందు పట్టణ పద్మశాలి సంఘం పేరుతో గోచికొండ సత్యనారాయణ అధ్యక్షులుగా గత అసెంబ్లీ ఎన్నికల ముందు కుల భోజనాలు ఏర్పాటు చేసి సంఘాన్ని ప్రకటించుకున్నారని నేడు పద్మశాలి సంఘం పేరుతో వన భోజనాలు పెట్టుకోవడం వారి వ్యక్తిగతమని కులం కోసం ఎవరు ఏం చేసినా కాదనమని కాకపోతే ఈ వేడుకకు మంత్రి సురేఖను తమ సంఘం రిజిస్ట్రేషన్ ను చూపి ఆహ్వానించడాన్ని ఇల్లందు పట్టణ పద్మశాలి సంఘంగా తాము ముక్తకంఠంతో ఖండిస్తున్నామని సంఘ అధ్యక్ష కార్యదర్శులు రాజేశ్వరరావు జీఆర్ బాబులు తెలిపారు ఈ సందర్భంగా శుక్రవారం పత్రికా ప్రకటన విడుదల చేసిన పద్మశాలి సంఘ కమిటీ నేతలు మాట్లాడుతూ తమ సంఘం నుండి వేరుపడిన వారు నేడు మరలా ఈనెల 24న వన సమారాధన ఏర్పాటు చేస్తూ ఈ కార్యక్రమానికి అతిథిగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖను ఆహ్వానించారని ఇది ఎంతో సంతోషకర విషయం అయినప్పటికీ తాము ఇందులో అభ్యంతరం తెలపవలసిన విషయం ఒకటున్నదని వారు తెలిపారు ఈనెల 14న కొండా సురేఖను ఆహ్వానించిన లెటర్ ప్యాడ్లో పట్టణ పద్మశాలి సంఘం ఇల్లందు రిజిస్ట్రేషన్ నంబర్ అయిన 7819/2001 ని గోచికొండా సత్యనారాయణ ఏర్పాటు చేసుకున్న సంఘానికి ఉపగాంయోగించుకొని మంత్రిని ఆహ్వానించడం వెనుకున్న ఆంతర్యమేంటి అన్నది చెప్పాలని వ్యక్తిగత స్వలాభం కోసమో మరి దేనికోసమో ఆయన చెప్పాలని ఈ విషయాన్ని కుల బాంధవులందరు ఆలోచించాలని వారు కోరారు జిల్లా రిజిస్ట్రేషన్ ఆఫ్ ఖమ్మం వారి వద్ద పద్మశాలి సంఘం ఇల్లందుగా నమోదితమై అఖిల భారత పద్మశాలి సంఘం తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘంగా నేటివరకు కొనసాగుతున్నామని తెలిపారు కానీ మా సంఘం రిజిస్ట్రేషన్ నంబర్ ను గోచికొండ అధ్యక్షతన ఉన్న సంఘం కమిటీ ఉపయోగించుకోవడం శోచనీయం అని ఇట్టి విషయాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని స్పష్టం చేశారు 2001లో రిజిస్ట్రేషన్ అయిన మా సంఘం నంబర్ ని నిన్నగాక మొన్న సంఘం ఏర్పాటు చేసుకున్న వారు వాడుకోవడం తీవ్ర అభ్యంతరమని హాస్యాస్పదమని పట్టన్ పద్మశాలి సంఘం నుండి విడిపోయిన గోచికొండ సత్యనారాయణ ఉపయోగించుకున్న విషయాన్ని అఖిల భారత రాష్ట్ర పద్మశాలి సంఘాలకు తెలియజేయడం జరిగిందని తెలియజేశారు కుల బాంధవులందరూ ఈ విషయాలను అర్థంచేసుకోవాల్సిందిగా తెలియజేస్తూ గోచికొండ సత్యనారాయణ తప్పుడు పద్ధతిని సమిష్టిగా ఖండించాలని ఇల్లందు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్ష కార్యదర్శి కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు



## పశువుల తొట్టిలోని నీటితో విద్యార్థులకు ఇబ్బందులు



మాడ్గుల నవంబర్ 16 (నిజం చెపుతాం): మాడ్గుల మండలంలోని ఇర్విన్ గ్రామంలో గత కొన్ని నెలల నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పశువైద్యశాల,అంగన్వాడి కేంద్రాలకు వెళ్లే గేటు దగ్గర పశువుల తొట్టి నుండి నీరు వృధాగా బయటికి వెళ్ళి దుర్వాసన వెదజల్లుతుంది.ఈ దుర్వాసనతో పాటు గత కొన్ని నెలల నుండి ఈ నీరు వృధాగా పోవడంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడకు దగ్గరగా ఉన్న రెండు విద్యుత్ స్తంభాలు కూలిపోయే ప్రమాదం కూడా ఉంది.అదేవిధంగా నీటి తొట్టికి సమీపంలోని ప్రాంతమంతా బురద మాయంగా మారి అటు అంగన్వాడి విద్యార్థులకు,పశువైద్యశాలకు వెళ్లే పశువుల కాపరులకు,ఇటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్ళే విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉంది. ఈ సమస్యపై సంబంధిత అధికారులు తక్షణమే చొరవ చూపి పశువుల తొట్టిలో నుండి నీ వృధాగా వెళ్లకుండా అరికట్టాలి.

## రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి తీవ్ర గాయాలు డ్రైవర్ పరిస్థితి విషమం

ఇల్లందు నవంబర్ 16 (నిజం న్యూస్) అతివేగంగా వెళుతున్న కారు అదుపుతప్పి సింగరేణి వాహనాన్ని ఢీకొట్టింది ఈ ఘటన శనివారం చోటు చేసుకుంది కారులో ప్రయాణిస్తున్న ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి హైదరాబాద్ చెందిన రోహిత్ కిరణ్ కీర్తి ప్రవలిక దీప్తి కలిసి హైద్రాబాద్ నుంచి భద్రాచలం వెళ్తున్నారు మండల పరిధిలోని వెంకట్యాతండా మూలమలుపు వద్ద ఎదురుగా వస్తున్న సింగరేణి వాహనాన్ని అతివేగంగా ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి.డ్రైవర్ రోహిత్ పరిస్థితి విషమంగా ఉంది. టేకులపల్లి ఎస్సై పోగుల సురేష్ ఘటనాస్థలికి చేరుకొని క్షతగాత్రులను 108 లో కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు





